సమన్వయంతో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు : ఆర్డీఓ

విశాలాంధ్ర - గూడూరు : స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆయా శాఖలో ఉత్తమ సేవలందించిన వారికి ప్రశంసా పత్రాలు అందిస్తామని గూడూరు ఆర్డీఓ కిరణ్ కుమార్ తెలిపారు. గూడూరు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం ఆర్డీఓ కిరణ్ కుమార్ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై పలు శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. శాఖల వారీగా చేయవలసిన ఏర్పాట్లపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సబ్ కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఘనంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, డివిజన్ స్థాయిలో ప్రగతి నివేదిక అందిస్తామన్నారు. ఈ సమావేశంలో డీఎస్పీ ఎం. సూర్యనారాయణ రెడ్డి, కమిషనర్ వెంకటేశ్వరరావు, తహశీల్దార్ బాల లీలారాణి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జనసేన ఆధ్వర్యంలో బిరియానీ ప్యాకెట్ల పంపిణీ

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని హాస్పిటల్ రోడ్డులో ఉన్న అల్ ఇస్లాం పవర్ టూల్స్ షాపు వద్ద శుక్రవారం జనసేన పార్టీ ఆధ్వర్యంలో 70 మంది నిరుపేదలకు బిరియానీ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిరంజీవి యువత నియోజకవర్గ అధ్యక్షుడు, జనసేన పార్టీ నాయకుడు సయ్యద్ నయీమ్ మాట్లాడుతూ జనసేన పార్టీ తరపున పట్టణంలోని నిరుపేదలు, నిరాశ్రయులు, వృద్ధులు, దివ్యాంగులకు బిరియానీ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్నామన్నారు. గత పదేళ్లుగా ప్రతి శుక్రవారం ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని తెలిపారు. జనసేన పార్టీ జాతీయ అధ్యక్షులు పవన్ కల్యాణ్ ఆశయాల సాధనకై సైనికుల్లా పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. భోళా శంకర్ సినిమా సూపర్ హిట్ అవడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో షేక్. హసన్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పెన్నలపాడు సర్పంచ్‌గా రేవతి ఏకగ్రీవం

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండలం పెన్నలపాడు సర్పంచ్ గా వైసీపీ సానుభూతి పరురాలు భాస్కరనాయుడు భార్య పి.రేవతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇక్కడ సర్పంచ్ గా ఉన్న విజయలక్ష్మి అనారోగ్యంతో మరణించడంతో అధికారులు ఉప ఎన్నికకు నామినేషన్లు స్వీకరించారు. ఈ సర్పంచ్ పదవికి వైసీపీ సానుభూతి పరులుగా పి.రేవతి, పి.మోహనమ్మ... టీడీపీ సానుభూతి పరులుగా పి.విజయ, ఎం.రాజమ్మ నామినేషన్ దాఖలు చేశారు. అయితే నామినేషన్ల పరిశీలన సందర్భంగా టీడీపీ సానుభూతిపరులు పి.విజయ, ఎం.రాజమ్మ నామినేషన్లను అధికారులు తిరస్కరించారు. ఇక వైసీపీ సానుభూతిపరురాలు మోహనమ్మ తన నామినేషన్ ను ఉపసంహరించుకున్నారు. దీంతో పి.రేవతి ఎన్నిక ఏకగ్రీవమైంది.

వైసీపీ తొత్తులుగా ఎన్నికల అధికారులు

-టీడీపీ మండల అధ్యక్షులు గాలి మురళీ నాయుడు ఆరోపణ

విశాలాంధ్ర-తొట్టంబేడు: ఎన్నికల అధికారులు వైసీపీ తొత్తులుగా వ్యవహరించారని తొట్టంబేడు మండల టీడీపీ అధ్యక్షులు గాలి మురళీనాయుడు ఆరోపించారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు.తొట్టంబేడు మండలం పెన్నలపాడు సర్పంచ్ ఉప ఎన్నికల విషయంలో అధికారులు వ్యవహరించిన తీరు బాధాకరమన్నారు. సర్పంచ్ ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల చేయడంతో గురువారం తెలుగుదేశం పార్టీ తరపున తెల్లవల్లి విజయ, మెరిమి రాజమ్మ నామినేషన్లు దాఖలు చేశారన్నారు. అయితే పరిశీలన సందర్భంగా హాజరవ్వడానికి వెళ్ళిన సర్పంచ్ అభ్యర్థులు, న్యాయవాదిని కూడా అధికారులు అనుమతించక పోవడం బాధాకరమన్నారు. టీడీపీ నేతలు బతిమాలినా అధికారులు పట్టించుకోలేదన్నారు. గతంలో ఎంపీపీ, జడ్పీటీసీ, సర్పంచ్ ఎన్నికల్లో ఎలా వ్యవహరించారో ఇపుడు కూడా అలానే చేశారన్నారు. వారి నామినేషన్లు చెల్లవని రిటర్నింగ్ అధికారి చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ నిర్ణయంపై ఆర్డీవో కోర్టుకు అప్పీలు కు వెళతామన్నారు. అధికార పార్టీకి ఒక తీర్పు... ప్రతిపక్ష పార్టీకి ఒక తీర్పును వెలువరించడం దారుణమన్నారు. రాబోయే రోజుల్లో ఈ అధికారులకు తగిన గుణపాఠం చెబుతామని గాలి మురళీనాయుడు హెచ్చరించారు.

ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడం బాధాకరం: టీడీపీ

విశాలాంధ్ర-తొట్టంబేడు: ఎన్నికల అధికారులు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడం బాధాకరమని టీడీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. తొట్టంబేడు మండలం పెన్నలపాడు సర్పంచ్ ఉప ఎన్నికకు సంబంధించి టీడీపీ సానుభూతిపరులు పి.విజయ, ఎం.రాజమ్మ నామినేషన్లను తిరస్కరించడంతో ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు తొట్టంబేడు మండల పరిషత్ కార్యాలయం ఎదుట శుక్రవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎన్నికల అధికారులు, పోలీసులు వైసీపీకి తొత్తులు గా వ్యవహరిస్తున్నారని వారు ఆరోపించారు. గత స్థానిక ఎన్నికల్లో ఎలా వ్యవహరించారో... ఉప ఎన్నికకు కూడా అలాగే వ్యవహరించడం సిగ్గు చేటన్నారు. నామినేషన్ల పరిశీలన ప్రక్రియకు అభ్య ర్థులు, న్యాయవాదిని అనుమతించక పోవడం ఏమిటని వారు ప్రశ్నించారు. అధికారులు పంచాయతీ చట్టం చదువుకుని ప్రవర్తించాలని హితవు పలికారు. వైసీపీకి గెలిచే సత్తా లేక అధికారులచే ఇలాంటి పనులు చేయిస్తున్నారని వారు ఆరోపించారు. రాబోయే ఎన్నికలలో వైసీపీకి ప్రజలే తగిన బుద్ధి చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో రావిళ్ల మునిరాజానాయుడు, రాష్ట్ర కార్యదర్శి రెడ్డివారి గురువారెడ్డి, కాసరం రమేష్, దొరరాజ్ రెడ్డి, బషీర్, వజ్రం కిషోర్, మంగారెడ్డి, పోలూరు శ్రీనివాసులు రెడ్డి, ప్రభాకర్, గోపినాథ్, సన్నీ, రామకృష్ణ, హేమంత్, లక్ష్మణ్, కరీం, శ్రీనివాసులు నాయుడు, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

యేరూరు-వరగలి గ్రామాలలో తెలుగుదేశం మహాశక్తి

విశాలాంధ్ర-చిల్లకూరు: యేరూరు మరియు వరగలి గ్రామాలలో మహిళా నాయకులు మట్టం శ్రావణి రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం భవిష్యత్తు కు గ్యారంటీ లో భాగంగా మహిళలకోసం ప్రత్యేక హామీలను తెలుగుదేశం పార్టీ ఇచ్చిన వాటిని ప్రచారం చేస్తున్నారు. పథకాలు వివరించారు. మహిళా నాయకులు పాల్గొన్నారు.

దొంగ జీఓలతో గ్రావెల్ తరలింపు : మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర - గూడూరు : సర్వేపల్లి నియోజకవర్గం కనుపూరు చెరువులో రైతుల పేరుతో జీఓలు తీసుకుని అక్రమంగా గ్రావెల్ తరలిస్తుంటే, గ్రామస్తులు అడ్డుకుంటున్నా కూడా లెక్క చేయకుండా దోపిడీ చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికార పార్టీ నాయకులను అడ్డుపెట్టుకుని దోపిడీ దారులు దొంగ జీఓలు తీసుకుని అక్రమంగా గ్రావెల్ తరలిస్తు న్నారని ఆరోపించారు. కనుపూరు చెరువులో రైతుల పేరుతో పొలాలకని అనుమతులు తీసుకుని లే అవుట్ లకు అక్రమంగా మట్టిని తరిలించి కోట్లు దోపిడీ చేశారన్నారు. సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కనుపూరు చెరువులో జరుగుతున్న అక్రమ మట్టి రవాణా గురించి అధికారులకు తెలిపినా ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు.కనుపూరు చెరువుకు నీటిని నిలిపివేసి గ్రామస్తులు నష్టపోతున్నా పట్టించు కోకుండా మట్టిని తరలించి వారి జేబులు నింపుకుంటున్నారన్నారు. మట్టిని తరలించే టిప్పర్ల స్పీడ్‌తో రెండు రోజుల క్రితం ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అక్కడ జరుగు తున్న అక్రమాల గురించి మా నాయకులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర మంతా అధికార పార్టీ నాయకులు అనుమతులకు మించి దోపిడిలు చేస్తున్నారన్నారు.చిల్లకూరు మండలం కలవకొండ గ్రామంలో అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్నారని, అక్కడ గ్రామస్తులు అడ్డుకుంటే అనుమతులు ఉన్నాయని చెప్పి రవాణా సాగిస్తు న్నారన్నారు. అధికారులను గ్రామస్తులు అడిగితే మేము ఎవరికీ అనుమతులు ఇవ్వలేదని చెపుతు న్నారన్నారు. అధికారులు, నాయకులు కుమ్మక్కై అక్రమంగా గ్రావెల్ రవాణా చేయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనుమతులకు మించి అక్రమంగా రవాణా చేస్తే గ్రామస్థులతో కలసి అక్రమ రవాణాను అడ్డుకుంటామని హెచ్చరించారు.

స్మార్ట్‌సిటీ పనులు గడువులోపు పూర్తిచేయండి

---- స్మార్ట్ సిటీ ఎం.డి.హరిత ----

విశాలాంధ్ర-తిరుపతి : స్మార్ట్ సిటీ నిధులతో నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులు ఇచ్చిన గడువు లోపు పూర్తి చేయాలని స్మార్ట్ సిటీ ఎం.డి, నగరపాలక సంస్థ కమిషనర్ శ్రీమతి హరిత అధికారులను ఆదేశించారు. స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్ కింద జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై శుక్రవారం మధ్యాహ్నం ఇంజినీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్ల తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఏయే ప్రాజెక్టులు పనులు ఏ స్టేజిలో ఉన్నాయని, ఎందుకు ఆలస్యం అవుతున్నాయని విషయాలను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్ కింద జరుగుతున్న అన్ని అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. మీరు పనులు చేసిన వెంటనే బిల్లులు ఇస్తున్నామని, నిధులతో కొరత లేదని ఇచ్చిన గడువు లోపు పనులు పూర్తి చేయాల న్నారు. శ్రీనివాస సేతు , వినాయక సాగర్‌ను ముఖ్యమంత్రి చే ప్రారంభించేందుకు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. మిగిలిన ప్రాజెక్టుల పనుల్లో వేగం పెంచాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఈ సమావేశంలో సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, మునిసిపల్ ఇంజినీర్ చంద్రశేఖర్, స్మార్ట్ సిటీ జనరల్ మేనేజర్ చంద్రమౌళి, డి. ఈ.లు విజయకుమార్ రెడ్డి, మోహన్, మేనేజర్ చిట్టిబాబు, ఏఈకామ్ ప్రతినిదులు బాలాజీ, బాలచంద్ర, అనిల్, అఫ్కాన్స్ ప్రతినిధి స్వామి, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

మాస్టర్ ప్లాన్ రోడ్ల నిర్మాణం ఆపాలి

గాంధీ విగ్రహానికి వినతి పత్రాన్ని సమర్పించిన విద్యార్థులు

విశాలాంధ్ర - తిరుపతి: అఖిలపక్ష సంఘాలు ఆధ్వర్యంలో, విశ్వవిద్యాలయం లైబ్రరీ ముందున్న గాంధీజీకి వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఆర్కే నాయుడు, శివ శంకర్ నాయక్, చిన్న, చంద్రశేఖర్ నాయక్, చంద్ర, బాటసారి, నాగేంద్ర, గారు మాట్లాడుతూ "పుస్తకం గొప్పతనం అందులో ఉండే విషయం మీద ఆధారపడదు అది మనకు అందించే ఆలోచన మీదే ఆధారపడి ఉంటుంది" అని గాంధీజీ గారు చెప్పిన విషయాన్ని మరొక్కసారి గుర్తు చేశారు ప్రస్తుతం ఉన్నటువంటి సమాజంలో విచిత్ర ఆలోచనలతో రాజకీయ ప్రయోజనాలకు తమ స్వప్రయోజనాలకు విశ్వవిద్యాలయంలో మూడు రోడ్ల పేరుతో వ్యాపార మార్గాలను ఏర్పాటు చేసుకుంటున్నారు, విశ్వవిద్యాలయంలో సంస్కారానికి విజ్ఞానానికి భవిష్యత్తుకు నిలువెత్తు రూపంగా ఉండాల్సినటువంటి విద్యాలయాలు రాజకీయాలకు, అరాచకాలకు, నిదర్శనంగా, వ్యాపార రంగానికి ,వాణిజ్య రంగానికి అడ్డాగా, విధ్వంసాలకు పునాదులుగా, రియల్ ఎస్టేట్ దందాలకు, స్టార్ హోటల్ ప్రయోజనాలకు, రాజకీయ నాయకుల లబ్ధికి నిలువుటద్దంగా విశ్వవిద్యాలయం ఈనాడు నిలిచింది, మూడు రోడ్ల ప్రయోజనం ఎవరికి విద్యార్థులకు , వ్యాపారులుకా రాజకీయ నాయకులకు, ప్రశాంత వాతావరణంలో విలువలతో కూడిన విద్యను అందించాల్సినటువంటి విశ్వవిద్యాలయం ఈనాడు తన మనుగుడా నే ప్రశ్నార్థకం చేసుకునే పరిస్థితులకు నెలకొన్నాయి , అని విద్యార్థులు తమ రోదనను వినతి రూపంలో గాంధీ విగ్రహానికి చెప్పుకున్నారు, స్వరాజ్యం కోసం స్వతంత్రం కోసం పోరాటం చేసిన ఆయన ఈనాడు ఈ విశ్వవిద్యాలయం పరిస్థితిని చూసి నిర్గంత పోతాడని , విశ్వవిద్యాలయ పరిసరాల పరిరక్షణకై గాంధీజీ చూపిన అహింస, సత్యం,ధర్మం నిబద్ధత ఆదర్శంగా తీసుకుని పోరాటం సాగిస్తామని , పురిటి నొప్పులతో బాధపడే విశ్వవిద్యాలయాన్ని ప్రసవ వేదన నుండి తప్పించడానికి నిరంతరం ఉద్యమాన్ని సాగిస్తామని ప్రాణాలైనా అర్పించి మూడు రోడ్లను అడ్డుకుంటామని , వ్యాపార మార్గాలకు విద్యార్థి భవిష్యత్తులను నాశనం కానివ్వమని రాబోయే తరానికి అపురూపమైన విశ్వవిద్యాలయాన్ని యధాతథంగా అప్పగించేంతవరకు పోరాటం ఆపబోమని విద్యార్థులు గర్జించారు, ఈ కార్యక్రమంలో విద్యార్థులు, హరీష్ గణేష్ రవి లింగన్న రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉప ఎన్నికల్లో నాలుగో వార్డ్ అభ్యర్థి ఏకగ్రవం

విశాలాంధ్ర - నారాయణవనం : నారాయణవనం మండల పరిధిలో ఉన్న దిగువ కనకంపాలెం గ్రామపంచాయతీ నాలుగో వార్డు ఉప ఎన్నికల్లో రెండు నామినేషన్లు నమోదయింది. వి.వేలాయుధం అభ్యర్థి అప్లికేషన్స్ స్రుటీని వెరిఫికేషన్ లో తిరస్కరించడం జరిగింది. కావున మిగిలిన ఒక అభ్యర్థి దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు దామరపాకం మహేష్ పోటీ లేకుండా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. డి మహేష్ మాట్లాడుతూ పంచాయతీ లో రాజకీయాలకు అతీతంగా సేవ చేయడానికి అభివృద్ధిని పరచడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు.

స్థలదాతకు నివాళులు

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్థలధాత యాచమనేని ముని బాల వెంకట కృష్ణమ నాయుడు 34వ సంస్మరణ దినం శుక్రవారం ప్రధానోపాధ్యా యుడికి,కె రమణయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు కె రమణయ్య మాట్లాడుతూ, కీర్తిశేషులు యాచమనేని ముని బాల వెంకటకృష్ణమ నాయుడు 34 సంవత్సరాల క్రితం బుచ్చినాయుడు కండ్రిగ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు స్థల సేకరణ చేసి పాఠశాల స్థాపనకు అభివృద్ధికి పునాది వేసిన దాత అన్నారు, నేడు ఈ పాఠశాలలో బడుగు బలహీన వర్గాల విద్యార్థులు అభ్యున్నతికి పురుడుపోసిన వ్యక్తిని కొనియాడారు, పాఠశాలలో చదివిన విద్యార్థులు అన్ని రంగాలలో రాణించడం హర్షదాయకమన్నారు రాష్ట్రస్థాయిలో పాఠశాల పేరు ఘన కీర్తి సాధించడంలో ఆయన సేవలు అతిశయోక్తి అన్నారు, ఈ కార్యక్రమమునకు ఆయన సతీమణి శ్రీ నరసమ్మ కుమార్తె శ్రీమతి చాముండేశ్వరి, తండ్రి చిత్రపటానికి నివాళులర్పిస్తూ ఆయన సేవలను జ్ఞాపకం చేసుకున్నారు, విద్యార్థులకు ఆయన సేవలు వెల్లడించారు, ఈ కార్యక్రమంలో జి నాగేశ్వరరావు, బి జనార్ధన్ నాయుడు, మునెయ్య నాయుడు, ప్రమీలమ్మ శకుంతలమ్మ ,పూర్వపు విద్యార్థి కే జయ శ్రీ మరియు రాధాకృష్ణ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మొక్కల పెంపకం అందరి బాధ్యత

విశాలాంధ్ర -బాలాయపల్లి : మొక్కల పెంపకం ప్రతి ఒక్కరి బాధ్యత అని వి వో పి ఆర్ డి మోహన్ రాజు అన్నారు.శుక్రవారం మండలంలోని కోటంబెడు, పెరిమిడి,బైరవరం, మన్నూరు ,గ్రామాల్లో 'నా భూమి నా దేశం' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మొక్క లు నాటి స్వాతంత్ర్య సమరయోధుల పేర్లు లిఖించిన శిలాఫలకాలు ఏర్పాటు చేశారు. ప్రతి ఒక్కరికీ దేశభక్తి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీవో మృత్యుంజయ రావు, ఈసీ కరుణాకర్ రెడ్డి ఎంపీటీసీ సురేంద్ర రెడ్డి, భైరవరం సొసైటీ అధ్యక్షులు వెంకటరమణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చింతవరం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే

విశాలాంధ్ర-చిల్లకూరు: తిరుపతి జిల్లా, గూడూరు నియోజకవర్గం, చిల్లకూరు మండలపరిదిలోని చింతవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవం కార్యక్రమంలోస్థానిక శాసనసభ్యులు వెలగపల్లి వరప్రసాద్ రావు శుక్రవారం పాల్గొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాదికారి శ్రీహరి మాట్లాడుతూ యంయల్ఏ వెలగపల్లి చొరవ మరియు పట్టుదలతో ఒక కోటి 50 లక్షల రూపాయల నిధులు మంజూరు కావడంతో, నేడు అన్ని మౌళిక వసతులతో మంచి భవనం అందుబాటులోకి వచ్చింది అని తెలిపారు. ఇసిజి యంత్రం కావాలని కోరడంతో, యంయల్ఏ సూచించిన వెంటనే, చిల్లకూరు పిఏసిఎస్ అధ్యక్షులు చేవూరు నాగరాజు తన తండ్రి పేరు మీద 60 వేల రూపాయల తన స్వంత నిధులను ఇస్తామని వెంటనే ప్రకటించారు. చింతవరం సర్పంచ్ జోగి సుగుణమ్మ కోరడంతో యంయల్ఏ మంచి నీటి ఓహెచ్ టీ, ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రహరీ గోడ , రహదారి ఏర్పాటు త్వరలోనే చేయడం జరుగుతుంది అని రోడ్లు భవనాల ఇంజనీర్ తెలిపారు. యంపిటిసిలుమాధవి, కోటేశ్వరరావు, జానకి రామ్, వైస్ యంపిపి చెంగయ్య , ఏయంసి ఓడూరు యమునమ్మ, తిప్పగుంటపాళెం పిఏసిఎస్ అధ్యక్షులు రాజనేని పిచ్చయ్య నాయుడు, ప్రజాప్రతినిధులు, వైద్యులు, సిబ్బంది, నాయకులు చిట్టేటి నారాయణ, బూదనం దిలీప్, కడివేడు మనోజ్, బల్లవోలు కిరణ్, చింతవరం చిరంజీవి, జయరామయ్య , జడ్పీటీసీ శీనయ్య, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన వారికి ఇంటి పట్టాలు మంజూరు

విశాలాంధ్ర - కార్వేటినగరం: అర్హులైన ప్రతి లబ్ధిదారులకు ఇంటి పట్టాలు మంజూరు చేస్తామని నగరి ఆర్డీవా సుజన అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఎంఎం విలాసం పంచాయతీ ఒడ్డిండ్లు గ్రామానికి చెందిన ఇళ్ల నిర్మాణాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్డీవా మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఒడ్డిండ్లను సందర్శించినప్పుడు గుంట పరంబోకులో ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు పట్టాలు మంజూరు చేయాలని గ్రామస్తులు మంత్రిని కోరినట్లు వివరించారు. ఆయన ఆదేశాల మేరకే గ్రామాన్ని సందర్శించడం జరిగిందన్నారు. ఇళ్లనిర్మాణానికి అనుకూలమైన ప్రాంతంలో ఇళ్ల పట్టాలు మంజూరు. చేయడానికి ప్రణాళిక సిద్ధం చేయాలని తహసీల్దా ర్ రవికుమార్ను ఆదేశించారు. అనంతరం గుంటను పరిశీలించారు. అలాగే మండల తహసీల్దార్ కార్యాలయంలో రికార్డులను పరిశీలిం చారు. అదే విధంగా రీసర్వేను వేగవంతం చేయాలని. ఆదేశించారు. ఆమె వెంట మండల సర్వేయర్ సురేష్బాబు, సచివాలయ సర్వేయర్ చరణ్తేజ, వీఆర్వో గోపి, పలువురు రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

వ్యవసాయ కళాశాలలో ఘనంగా నా భూమి నా దేశం

విశాలాంధ్ర-తిరుపతి : శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాలలో నా భూమి నా దేశం కార్యక్రమం కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జి. ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కళాశాల జాతీయ సేవా పథకం సిబ్బంది నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులతో కలిసి పది రకాల పండ్ల జాతి మొక్కలను నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. తదుపరి జాతీయ సేవ పథకం వాలంటీర్లు చేత నా భూమి నా దేశం పంచ ప్రాణ ప్రతిజ్ఞని చేయించారు. ఈ సందర్భంగా అసోసియేట్ డీన్ డాక్టర్ జి ప్రభాకర్ రెడ్డి సిబ్బంది, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ దేశం కోసం పోరాడిన స్వాతంత్ర్య సమర యోధులను, అమర వీరుల ప్రాణ త్యాగాలను కొనియాడారు. విద్యార్థులు అందరూ దేశాన్ని ప్రేమిస్తూ సేవ చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం అధికారులు డా. రెడ్డి శేఖర్, డా. సరళ, డా. వాణి, డా. సంతోష్, డా. లీలావతి, ప్రొఫెసర్లు డా. మంజుల, డా. శ్రీలత, ఫార్మ్ సూపరి ంటెండెంట్ డా. సునీత, లైబ్రేరియన్ డా. రామ లక్ష్మి, జాతీయ సేవా పథకం వాలంటీర్లు పాల్గొన్నారు.

ఘనంగా స్కిమ్స్ కళాశాల వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మండలం కాపుగున్నేరి సమీపంలో గల ఉన్న స్కిమ్స్ ఎంసీఏ, ఎంబీఏ కళాశాలలో శుక్రవారం వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కళాశాల పూర్వ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రఘురామిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... క్రమం తప్పకుండా విద్యను అభ్యసించినప్పుడే విద్యార్థికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. ఇక డాక్టర్ బి నాగార్జున మాట్లాడుతూ... విద్య పూర్తి చేసి ఉద్యోగ అన్వేషణలో ఉన్నవారు ముఖ్యంగా రెస్యూమ్ తయారీ మీద దృష్టి ఉంచాలన్నారు. ఏ వృత్తి ఉద్యోగాలలో చేసిన బాధ్యతగా పనిచేయడం, సామాజిక స్పృహతో వ్యవహరించడం అతి ముఖ్యమన్నారు. ఇక ఎన్ బీ హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ... నీతి, నిబద్ధత, విలువలే విద్య పరమార్థం అన్నారు. డాక్టర్ ఏ.వి. కిరణ్ కుమార్ మాట్లాడుతూ... విద్యార్థులు తల్లి, తండ్రి, గురువును గౌరవించడం ఎంతో ముఖ్యమన్నారు. ఇక కళాశాల కరస్పాండెంట్ మిద్దెల హరి మాట్లాడుతూ... విద్యార్థులందరూ మానవ సంబంధాలు, విలువలను పాటిస్తే మంచి మార్గంలో పయనిస్తారని ఆయన అభిప్రాయపడ్డారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గీతాదేవి మాట్లాడుతూ... కృషి, పట్టుదల, క్రమశిక్షణతో కూడిన చదువు అవలంబిస్తే.. జీవితంలో తొందరగా నిలబడతారన్నారు. శ్రీ కుమార్ మాట్లాడుతూ... జూనియర్ విద్యార్థులు సీనియర్లతో చక్కటి సంబంధాలు కలిగి ఉండాలన్నారు. అనంతరం వివిధ ఆటల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. వార్షికోత్సవం పురస్కరించుకుని విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు ఏ. చెన్నకేశవులు, సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న ప్రభుత్వంలో సంతోషంగా ఉన్నాం

- గడప గడపలో చెవిరెడ్డి లక్ష్మీకి ఆత్మీయ పలకరింపు

విశాలాంధ్ర -తిరుపతి రూరల్: "మీ వెంటే మేమంతా ఉన్నాం.. కష్టం వస్తే అండగా నిలవడం.. అడగకుండానే అన్నీ ఇస్తున్నారు.. అడిగిన వెంటనే అభివృద్ధి పనులు చేస్తున్నారు..ఇంతకన్నా ఏం కోరుకుంటాము.. జగనన్న ప్రభుత్వంలో సంతోషంగా బ్రతుకుతున్నాం.. మీ బిడ్డను మా ఇంటి బిడ్డగా చూసుకుని ఆదరిస్తాం.." అంటూ చెర్లోపల్లి పంచాయతీ వాసులు తమ ఆత్మీయతను పంచుకున్నారు తిరుపతి రూరల్ మండలం చెర్లోపల్లి పంచాయతీ కొత్త చెర్లోపల్లి గ్రామంలో చెవిరెడ్డి లక్ష్మి గడప గడపకు ఆత్మీయ పలకరింపు కార్యక్రమాన్ని నిర్వహించారు.

వంజివాకలో నా భూమి నా దేశం

విశాలాంధ్ర-కోట:మండల పరిధిలోని వంజివాక గ్రామంలో ఏపీవో పూర్ణిమ ఆధ్వర్యంలో శుక్రవారం నా భూమి నా దేశం నేలతల్లికి నమస్కారం వీరులకు వందనం కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ప్రతి గ్రామంలో స్థానికంగా ఉన్న మట్టిని సేకరించి కలశంలో భద్రపరిచి గ్రామంలో ఒక ప్రాంతంలో కలిశాన్నిఉంచారు అనంతరం ఏపీవో పూర్ణిమ ఆధ్వర్యంలో కలశాన్ని గ్రామంలో ఊరేగించారు.శిలాఫలకం వద్ద జాతీయ జెండా ఆవిష్కరించి అధికారులు,ప్రజలు ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రియాజుద్దీన్ గ్రామస్తులు పాల్గొన్నారు.

జయహొ వీర జవాన్

విశాలాంధ్ర - సోమల : సోమల మండలంలో జరుగుతున్న నామట్టి నాదేశం కార్యక్రమం లో భాగంగా ఈరోజు ఆవుల పల్లి, 81 ఉప్పరపల్లి గ్రామపంచాయతీల నందు ప్రభుత్వం ప్రతిష్టాత్మక ంగా ఏర్పాటు చేసినటువంటి నా మట్టి నాదేశం (ఆజాదిక అమృత్ మహోత్స వ్) కార్యక్రమమునకు మండల స్థాయి మరియు పంచాయితీ స్థాయి నాయకులు, అధికారులు హాజరు అయ్యారు. మాజీ సైనికులు ఎం.ప్రభాకర్, రామానుజాచార్యులు ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండలాధ్యక్షుడు గంగాధర రాయల్ ఎం పి పి ఈశ్వర య్య వైస్ ఎం.పి.పి లు ప్రభాకర్, సయద్ భాషా , స్థానిక సర్పంచు కోదండరాజు, సిద్దులమ్మ వైకాపా సీనియర్ నాయకులు అమాస మోహన్ నాగేశ్వరరావు మండల ఎం.డి ఓ నాగరాజు, తహశీల్దార్ శ్యాంప్రసాద్ రెడ్డి ,కార్యదర్శి జయ శంకర్ మణికుమార్ సచివా లయంకన్వీనర్లు సచివాలయం సిబ్బంది , ఉపాధి హామీ,వెలుగు సిబ్బంది, పాల్గొనడం జరిగింది.

కమ్మవారిపాళెంలో నాభూమి-నాదేశం

విశాలాంధ్ర-చిల్లకూరు: కమ్మవారిపాళెం సర్పంచ్ చిట్టేటి నారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం నాభూమి-నాదేశం కార్యక్రమం గుత్తావారిపాళెం గ్రామంలో నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సూచనలతో భారతదేశంలోని అన్ని గ్రామాలలో నిర్వహిస్తున్నారని ఉపాది ఎపిడి వరప్రసాద్ తెలిపారు. పచ్చదనం కోసం గ్రామంలో 150 మొక్కలను నాటుతున్నట్టు యంపిడివో నిర్మలదేవి తెలిపారు. పెద్దలకు సన్మానంలో భాగంగా చిట్టేటి అచ్చన్నను కడివేడు ఉప సర్పంచ్ జక్కంరెడ్డి మధుసూధన్ రెడ్డి, పచ్చా వెంకటేశ్వర్లు చౌధరి శాలువా తో ఘనంగా సన్మానించారు. యంపిటిసి దర్శిగుంట శైలజ , ఏపివో గిరి , ఉపాది కూలీలు , ఉపాధి క్షేత్ర సహాయకులు, పిఎస్ లు అలీ బాషా, దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నల్లగంగమ్మ సేవలో బియ్యపు పవిత్రారెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణం బహ దూర్ పేటలో వెలసిన నల్లగంగమ్మ అమ్మవారిని శుక్రవారం వైసీపీ నాయకురాలు బియ్యపు పవిత్రారెడ్డి దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ముక్కంటి ఆలయ ధర్మకర్తల మం డలి సభ్యులు బుల్లెట్ జయశ్యామ్, సుమతి, వైసీపీ నేతలు భారతమ్మ, పూల కృష్ణ మూర్తి, కొట్టే శరవణ, ఉమాదేవి, దీపిక,జయశ్రీ అమ్ములు, రాజేష్, సురేష్, కుమార్, బలరాం, హైమావతి, మల్లిక పాల్గొన్నారు.

అక్రమ గంజాయి పట్టివేత - ముగ్గురు యువకులు అరెస్ట్

విశాలాంధ్ర - సూళ్లూరుపేట: సూళ్లూరుపేట రైల్వే స్టేషన్ వద్ద ఆర్‌పిఎఫ్ పోలీసుల సహకారం తో స్థానిక స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారులు తనిఖీలు నిర్వహించారు, ఈ తనిఖీలలో అక్రమంగా గంజాయిని తరలిస్తున్న ముగ్గురు యువకులను పట్టుకొని అరెస్ట్ చేశారు, వారి వద్ద నుండి ఆరు కిలోల గంజాయి ని స్వాధీనం చేసుకున్నారు, దీని విలువ సుమారు లక్ష 25 వేల రూపాయిలు ఉంటుందని సెబ్ అధికారులు తెలియజేసారు, అరెస్ట్ ఐన వారిలో తొండూరు సొసైటీకి చెందిన కొమ్మలపూడి రవికుమార్ . కారూరుకుచెందిన శ్రీహరికోట.ప్రకాష్ , తమిళనాడుకు చెందిన భూమినాదం ముత్తు ఉన్నట్లు సిఐ సూర్యనారాయణ తెలియజేసారు.

మోడీ నుండి దేశాన్ని- జగన్ నుండి రాష్ట్రాన్ని కాపాడుకుందాం

- సెప్టెంబర్ 8న తిరుపతిలో జరిగే సిపిఐ భారీ బహిరంగ సభను జయప్రదం చేద్దాం: ఎఐటియుసి

విశాలాంధ్ర - తిరుపతి: రేణిగుంట ఎస్టేట్ నందు ఐ ఎం ఎఫ్ ఎల్ లిక్కర్ గోడౌన్‌లో హమాలీ కార్మికుల జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ జనరల్ బాడీ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కేతారి రాధాకృష్ణ హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ కార్మిక హక్కులను కాలరాస్తు కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తున్నాడని మోడీ అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వంత పాడుతోందని, మోడీ నుండి దేశాన్ని జగన్ నుండి రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అందుకోసం సిపిఐ పార్టీ ఆగస్టు 17 నుండి సెప్టెంబర్ 8వ తేదీ వరకు రాష్ట్రంలో ఉన్న 26 జిల్లాలలో కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను యావత్ ప్రజానీ కానికి వివరిస్తూ సభలు సమావేశాలు జరుపుకుంటూ సెప్టెంబర్ 8వ తేదీన తిరుపతిలో భారీ బహిరంగ సభ జరుగుతోం దని ఈ భారీ బహిరంగ సభలో తిరుపతి జిల్లాలో ఉన్న యావత్తు కార్మిక వర్గం కదలి రావాలి అని ఆయన పిలుపునిచ్చారు.ఈ బహిరంగ సభలు సిపిఐ అఖిల భారత కార్యదర్శి రాజా ,జాతీయ కార్యదర్శి నారాయణ , సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ గారు మరియు రాష్ట్ర నాయకత్వం పాల్గొంటుం దని ఈ సభను జయప్రదం చేయవలసిన బాధ్యత ప్రతి ఒక్క కార్మికులపై

ఉందని అందుకోసం నేటి నుండి సెప్టెంబర్ 8వ తేదీ వరకు కాలనీలో కార్మికులు నివాస ప్రాంతాలలో సభలు సమావేశాలు జరిపి సెప్టెంబర్ 8న పెద్ద ఎత్తున కార్మికుల్ని ప్రజల్ని కదిలించాలని ఆయన అన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి శ్రీకాళహస్తి నియోజకవర్గ కార్యదర్శి వైస్ మణి. సిపిఐ మండల కార్యదర్శి బి మోహన్ రెడ్డి. ఏఐటీయూసీ మండల అధ్యక్ష కార్యదర్శులు రజాక్. వి కార్తీక్. సెల్వ .హమాలి అధ్యక్ష కార్యద ర్శులు.గురవయ్య. రవీంద్ర . మరియు కార్మికులందరూ పాల్గొన్నారు.

విశాలాంధ్ర చిత్తూరు జిల్లా

అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాలి : జిల్లా ఇన్చార్జి మంత్రి

విశాలాంధ్ర -చిత్తూరు: దేశ సేవలో కుటుంబ సభ్యులకు దూరంగా ఉండి ప్రాణాలు సైతం కోల్పోయిన వారిని స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఎంతోమంది సైనికుల ప్రాణ త్యాగమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర ఫలాలని జిల్లా ఇన్చార్జి మంత్రి ఉషశ్రీ చరణ్ తెలిపారు. శుక్రవారం ఆ జాదీకా అమృత్ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా చిత్తూరులో అమరవీరుల జ్ఞాపకార్థం స్థూపాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మాజీ సైనికుల సంక్షేమానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. రాష్ట్ర అటవీ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. జిల్లాలోని మాజీ సైనికుల సమస్యల పరిష్కారం కోసం తమ వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షన్మోహన్, జిల్లా ఎస్పీ రిశాంత్ రెడ్డి, చిత్తూరు ఎమ్మెల్యే శ్రీనివాసులు ,నగర మేయర్ అముద ,మాజీ సైనికుల సంఘం అధ్యక్షుడు వెంకటరెడ్డి, జిల్లా సైనిక సంక్షేమ అధికారి విజయ శంకర్ రెడ్డి ,పలువురు మాజీ సైనికులు పాల్గొన్నారు .

పెట్రోల్ బంక్‌ను ప్రారంభించిన మంత్రి పెద్దిరెడ్డి

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు: పులిచెర్ల మండలం కల్లూరు సమీపంలోని చెరుకువారి పల్లె వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఎం.వి.ఆర్ పెట్రోల్ బంక్ ను శుక్రవారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రారంభించారు. పెట్రోల్ బంక్ ప్రారంభానికి విచ్చేసిన మంత్రికి పెట్రోల్ బంక్ నిర్వాహకులు ఎం.వి రమణ ,రాజేంద్ర ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు పోకల అశోక్ కుమార్, జిల్లా సహకార ప్రింటింగ్ ప్రెస్ చైర్మన్ మురళీమోహన్ రెడ్డి, జడ్పిటిసి మురళీధర్, ఎంపీపీ సురేంద్ర నాథ్‌రెడ్డి, కాణిపాకం ఆలయ కమిటీ సభ్యులు మువ్వల నరసింహులు శెట్టి, సర్పంచ్ లక్ష్మీ దామో దర్, ప్రతాప్ రెడ్డి, నటరాజ,ఎస్. ఏ షుకూర్, మునిరత్నం,ఉషనరసిం హులు,ఎంపీటీసీపోకలచంద్ర, రెడ్డిఅహ్మద్, మంజుల మునిస్వామి, వైసీపీ నాయకులు నాదము నిరెడ్డి, గోవిందరెడ్డి, హేమచంద్రారెడ్డి, మురవత్ భాష,మధుసూదన్ రెడ్డి, సంపంగులవెంకటరమణ,మునీశ్వర,పోకలగంగయ్య,కృష్ణమూర్తి,ఆనంద తదితరులు పాల్గొన్నారు.

అమరవీరులను స్మరించుకోవడం మన కర్తవ్యం: పంచాయతీ కార్యదర్శి

విశాలాంధ్ర - ఐరాల : దేశ సంరక్షణకు వారి కుటుంభాలను సైతం విడిచిపెట్టి దేశ సరిహద్దుల్లో నిత్యం కాపు కాస్తు అసువులు బాసిన అమరవీరులను స్మరించుకోవడం, అదేవిధంగా దేశ స్వాతంత్ర సిద్ధిలో భాగంగా అమరులైన స్వాతంత్ర వీరులకు నివాళులర్పించడం భారతీయులుగా మన విధి అని పంచాయతీ కార్యదర్శి బేబీ అన్నారు. ఐరాల మండలం, ఇరువారం పల్లె గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం రోజు నాభూమి నా దేశం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా అందరి దగ్గర ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కార్యాలయ ఆవరణలో మొక్కలను నాటే కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. తర్వాత పంచాయతీలో ని వీధుల్లో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు స్థానిక సర్పంచ్ సులోచన, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ నాగరాజు, సంఘమిత్రాలుస్వప్న,అనుష,అంగన్వాడీటీచర్స్,సచివాలయ సిబ్బంది, వాలంటరీలు, పాల్గొన్నారు.

నామినేషన్లు తిరస్కరణతో తెదేపా అభ్యర్థులు ఆగ్రహం

విశాలాంధ్ర - రామకుప్పం : మండల పరిధిలోని 89 పెద్దూరు గ్రామ పంచాయతీ కి చెందిన 6 వ వార్డు నెంబరు ఉప ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియ శుక్రవారం తో పూర్తి కావడంతో దీనికి సంబంధించిన నామినేషన్ల పరిశీలన అనంతరం ఎన్నికల అధికారి తెలుగు దేశం పార్టీ అభ్యర్థులు సెల్వం, మణికంతలు దాఖలు చేసిన రెండు నామినేషన్ల ను ఎటువంటి పొరబాటు లేక పోయినప్పటికీ తిరస్కరించారని తెదేపా నాయకులు ఆరోపించారు ఈ సంద ర్భంగా శుక్రవారం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి చంద్రబాబు నాయుడు వ్యక్తిగత కార్యదర్శి మనోహర్ కుప్పం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మునిరత్నం రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి గాజుల ఖాదర్ భాషా ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మునస్వామి మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు ఆనందరెడ్డి మాజీ మండల అధ్యక్షుడు ఆంజనేయ రెడ్డి లు మాట్లాడుతూ నామినేషన్ల తిరస్కరణకు ఎన్నికల అధికారి చూపిన కారణం సహేతుకం కాదని ఎన్నికల అధికారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార పార్టీ నాయకుల వత్తిడికి తలొగ్గి తమ పార్టీ అభ్యర్థుల నామినేషన్ పత్రాలలో ఎటువంటి పొరబాటు లేక పోయినప్పటికీ నామి నేషన్లను ఎలా తిరస్కరిస్తరని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై తాము ఆర్టీవోకు అప్పీలు చేస్తామని తెలిపారు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

యాదవ ఆత్మీయ మహాసభను జయప్రదం చేయండి



విశాలాంధ్ర - పుంగనూరు: నియోజకవర్గ వైసిపి యాదవ ఆత్మీయ మహాసభ ఈనెల 14న పట్టణంలోని జగనన్న కాలనీ సమీపాన జరగా నుండడంతో పట్టణ అభివృద్ధి సంస్థ చైర్మన్ యాదవ మహాసభ అధ్యక్షులు వెంకటరెడ్డి యాదవ్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఏర్పాట్లను రాష్ట్ర యాదవ సంఘం నాయకులు రూప్ కుమార్ యాదవ్ సందీప్ యాదవ్ శ్రీనివాస్ యాదవ్ బొద్దు రమేష్ యాదవ్ శుక్రవారం రోజునపరిశీలించడంజరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పుంగ నూరు నియోజవర్గంలో ఉన్న యాదవులు అధికమంది వైసీపీతో రాష్ట్ర మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వెంట నడుస్తుండడంతో మంత్రి యాదవ సమాజానికి ఎన్నో పదవులు ఇవ్వ డంతో పాటు యాదవులకు వైసీపీ పార్టీలో సముచిత స్థానం కల్పించడం జరిగిందన్నారు. ఈ వైసీపీ యాదవ ఆత్మీయ మహాసభ జయప్రదంలో భాగంగా రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారు మూరి నాగేశ్వరరావు ఆదేశాల మేరకు ఈ సభ ఏర్పాట్లను పరిశీలించడం జరిగిందన్నారు రాష్ట్రంలో ఉన్న యాదవుల సంక్షేమం కొరకు ఈ సభ ద్వారా దిశా నిర్దేశం చేయడం జరుగుతుందని తెలియజేశారు ప్రతి వైసిపి యాదవ సోదరులు గ్రామ గ్రామాన తరలివచ్చి ఈ మహాసభను విజయవంతం చేయాలని కోరారు.ఈకార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు చంద్రారెడ్డి యాదవ్‌సుబ్బన్న యాదవ్ రమణ యాదవ్ పాపిరెడ్డి యాదవ్ తదితర యాదవ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా నా భూమి - నా దేశం

విశాలాంధ్ర - వి. కోట: స్వాతంత్ర్య సమరం యోధు ల జ్ఞాపకార్థం ప్రభుత్వం చేపట్టిన నా మట్టి - నాదే శం కార్యక్రమం శుక్రవారం మండలంలో ఎంపీపీ కె.యువరాజ్ చేతుల మీదుగా నిర్వహి ంచారు. కార్యక్రమంలో భాగంగా కృష్ణాపురం పంచాయతీ గ్రామ సచివాలయం వద్ద శిలాఫలకం ఏర్పాటు చేశారు. అనంతరం వైస్ ఎంపీపీ డా, తమీం ఖాన్, స్థానిక సర్పంచ్ రమేష్ (బిల్లా) తో కలసి మొక్కలు నాటి స్థానికుల కలసి ప్రతిజ్ఞ చేశారు. నేను అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మిం చడంలో నా వంతు కృషి చేస్తానని ప్రమాణం చేస్తున్నాను, నేను బానిస మనస్తత్వం నుండి విముక్తి పొందేందుకు సర్వదా కృషి చేస్తానని ప్రమాణం చేస్తున్నాను, నేను నా దేశం యొక్క గొప్ప వారసత్వ సంపదను చూసి గర్విస్తూ వాటి అభ్యున్నతికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని ప్రమాణం చేస్తు న్నాను, నేను దేశం ఐక్యత మరియు ఐకమత్యం కొరకు ఎల్లప్పుడూ కృషి చేస్తానని ప్రమాణం చేస్తు న్నాను, కార్యక్రమంలో మండల సచివాలయాల కన్వీనర్ కిషోర్ గౌడ, మండల ఎస్సీ సెల్ అధ్య క్షులు బాబు ,ఎంపీటీసీ నాగరాజు, పంచాయతీ పరిధిలోని ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

రైతులకు రాయితీపై గడ్డి యంత్రాలు పంపిణీ



విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు: మండలంలోని రైతులకు రాయితీపై గడ్డి కత్తిరించే యంత్రాలు పంపిణీ చేస్తున్నట్లు కావలసిన రైతులు ఆర్‌బికె సిబ్బందిని సంప్ర దించి 20వేల 340 రూపాయలు రైతు వాటగా ఉంటుం దని తూగుండ్రం పశు వైద్యాధికారి డాక్టర్ శ్రీనాథ్ అన్నారు ఆయన శుక్రవారం నాడు రైతులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు పశు పోషణ లో తగిన మెలకువలు పాటిస్తేనే రైతు బాగుంటాయన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది రాజన్ రైతులు సుబ్రహ్మణ్యం నాయుడు చంద్రకళ తదితరులు పాల్గొన్నారు

ఏనుగుల దాడిలో టమోట పంట ధ్వంసం



విశాలాంధ్ర - సోమల :సోమల మండలం పెద్ద ఉప్పరపల్లి సమీపంలో ఎర్రగుంతల వారి పల్లి కి చెందిన ప్రభాకర్ రెడ్డి కి చేరిన రెండు ఎకరాల టొమోటో పంటల పై ఏనుగుల గుంపు వచ్చి ధ్వంసం చేశాయని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

మహిళకు ఆర్థిక భరోసా కల్పించేందుకే సున్నా వడ్డీ : రాష్ట్ర మంత్రులు

విశాలాంధ్ర -చిత్తూరు: స్వయం సహాయక సంఘ సభ్యులకు ఆర్థిక భరోసా కల్పించేందుకే సున్నా వడ్డీ పథకాన్ని ప్రవేశపెట్టినట్లు చిత్తూరు జిల్లా ఇన్చార్జి మంత్రి ఉషశ్రీచరణ్ రాష్ట్ర అటవీ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిలు తెలిపారు. శుక్రవారం నాలుగో విడత సున్నా వడ్డీ పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం నుంచి బటన్ నొక్కి స్వయం సహాయక సంఘ సభ్యుల ఖాతాలోకి నేరుగా సున్నా వడ్డీని జమ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిత్తూరు కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర మంత్రులు జిల్లాలోని స్వయం సహాయక సంఘ సభ్యులకు సున్నా వడ్డీ నిధికి సంబం ధించి మెగా చెక్కును అందజేశారు . ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ ప్రజా సంకల్ప యాత్రలో మహిళలు పడుతున్న ఇబ్బందులను చూసి చలించి పోయిన ముఖ్యమంత్రి మహిళలకు ఉజ్వల భవిష్యత్తు కోసం సున్నా వడ్డీ పథకాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. చిత్తూరు జిల్లాకు సంబంధించి వైఎస్ఆర్ సున్నా వడ్డీ పథకం ద్వారా 34,286 మహిళా సంఘాల్లోని 4,39 958 మంది మహిళలకు సంబంధించి 50.34 కోట్ల మెగా చెక్కును మహిళా సంఘాల సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షన్మోహన్ ,జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, చిత్తూరు పలమ నేరు ఎమ్మెల్యేలు శ్రీని వాసులు, వెంకటగౌడ్ ,నగర మేయర్ అము దా, జెసి శ్రీని వాసులు,డిఆర్‌డిఏ మెప్మా పీడీలు తులసి ,రాధమ్మ మహిళా సంక్షేమ జడ్పీస్టాండింగ్ కమిటీ చైర్ పర్సన్ భారతి ,డిపిఎం వెంక టేష్, ఏపీ ఎంలుమధు,సూరి,జిల్లాసమాఖ్యసభ్యులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

విశాలాంధ్ర-పులిచెర్ల-కల్లూరు: పులి చెర్ల మండలం కల్లూరులో శు క్రవారం సీఎం జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి మహిళా సంఘాల సభ్యులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెలుగు రుణాలకు సున్నా వడ్డీ జమ చేయడం ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిసి వహీద్, సంఘమిత్రలు షానాజ్ ,పర్వీన్, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

అనంత రాజమ్మకు నివాళులర్పించిన ఎంపీపీ



విశాలాంధ్ర - కార్వేటినగరం : మండల పరిధిలోని ఆలత్తూరు గ్రామంలో అనంత రాజమ్మ భౌతిక కాయానికి కార్వేటినగరం ఎంపీపీ లతబాలాజీ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అనంతరాజ్యమ్మ గ్రామానికి చేసిన సేవలను కొని యాడారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా జనసేన జీడి నెల్లూరు ఇంచార్జ్ పోన్న యుగంధర్ అనంతరాజ్య మ్మకు పోలమాలు వేసి నివాళు లర్పించారు. నివాళులర్పించిన వారిలో సర్పంచ్ లోకనాథ నాయుడు, మండల జెసిఎస్ కన్వీనర్ పురంధర్, శ్రీనివాసులు, దాము ఆచారి, అలాగే టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చెంగ్రాయల్ యాదవ్, మాజీ సర్పంచ్ పరంధాం,దాము, ప్రకాష్, అనంత రాజమ్మకు పులమాలు వేసి నివాళులు అర్పించారు. జనసైనికులు శోభన్ బాబు,రాఘవ నివాళులర్పించారు. చుట్టుపక్కల గ్రామస్తులు అధిక సంఖ్యలో వచ్చి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఆలయాల అభివృద్ధి దిశగా వైయస్సార్ పార్టీ

- ఎంపీపీ లతబాలాజీ



విశాలాంధ్ర - కార్వేటి నగరం : మండల పరిధి లోని కొల్లగుంట గ్రామ ంలో శుక్రవారం జగనన్న లేఅవుట్లో రూ.10 లక్షల రూపా యలతో ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి డిప్యూటీ సీఎం నారాయ ణస్వామి కృషితో నిధులు మంజూరుచేశారని ఎంపీపీ లతబాలాజీ అన్నారు. అనంతరం ఎంపీపీ లతబాలాజీ, మండల కన్వీనర్ శేఖర్ రాజు, కార్వేటినగరం సర్పంచ్ ధనంజయవర్మ ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించారు. ఈ ఆలయ నిర్మాణాన్ని ఎంపీటీసీ సభ్యులు శ్రీనివాసరెడ్డి పూర్తి చేశా రని ఎంపీపీ తెలియజేశారు. ఆలయాల నిర్మాణానికి సీఎం జగన్ మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని పేర్కొ న్నారు. అనంతరం మండల కో ఆప్షన్ మెంబర్ పట్నం ప్రభాకర్ రెడ్డి, సర్పంచ్ దివ్య గాంధీ, మాజీ సర్పంచ్ మునికృష్ణ లు ఆలయ నిర్మాణానికి నిధులు మం జూరు చేసినందుకు గ్రామస్తులు తరఫున డిప్యూటీ సీఎం నారాయణ స్వామికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల జెసిఎస్ కన్వీనర్ పురంధర్, గ్రామస్తులు నాగరత్నం రెడ్డి, బాలకృ ష్ణారెడ్డి,వడివేలు రెడ్డి,సచివాలయ కన్వీనర్ అయ్యప్ప పాల్గొన్నారు.

నేను సైతం దేశ రక్షణలో పాలుపంచుకుంటాను

విశాలాంధ్ర - కార్వేటినగరం : దేశ రక్షణకు, ఐకత్యకు పాటు పడుతానని కార్వేటినగరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. శుక్రవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. విజయులు రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ధనంజయ రెడ్డి ఆధ్వర్యంలో అజాదికా అమృత్ మహోత్సవాల్లో భాగంగా నా దేశం- నా మట్టి కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ బాలసుబ్రమణ్యం ఆచారి, డాక్టర్ సిఎన్ లత, రాజశేఖర్, కార్తీక్, డాక్టర్ బాబు, సీనియర్ అసిస్టెంట్ జీఎస్.రవి, జేకెసి లోకేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జాబ్ మేళాను సద్వినియోగం చేసుకొండి

విశాలాంధ్ర - కార్వేటినగరం: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వ ర్యంలో నిర్వహించే జాబ్ మేళాను యువతి, యువకులు సద్విని యోగం చేసుకోవాలని చిత్తూరు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ మేనేజర్ గుణశేఖర్రెడ్డి అన్నారు. శుక్రవారం ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్వేట నగరం ప్రభుత్వ పారిశ్రామిక సంస్థ(ఐటీఐ) లో ఈ నెల 16వ తేదీ బుధవారం నిర్వహించే మినీ జాబ్ మేళాకు అర్హులైన అభ్యర్థులు తమ విద్యాఅర్హత ధృవ పత్రాలతో హాజరు కావాలని సూచించారు. జాబ్ మేళాకు టీసీఎల్, ఎకార్డ్ ఉస్టిక్ వంటి కంపెనీలు పాల్గొంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మోహన మురళీ, ఐటీఐ ప్రిన్సిపాల్ మనోహర్రెడ్డి పలువురు పాల్గొన్నారు.

పుంగనూరు ఎస్సైగా సుకుమార్ బాధ్యతలు

విశాలాంధ్ర - పుంగనూరు: పుంగనూరు ఎస్సై టు దాదాపు ఒక సంవత్సరం కాలంగా ఖాళీగా ఉండడంతో జిల్లా ఎస్పీ రీ శాంత్ రెడ్డి ఆదేశాలతో తిరుపతిలో ఎస్సైగా పనిచేస్తున్న సుకుమార్ బదిలీపై పుంగనూరు ఎస్సైగా రావడంతో ఆయన శుక్రవారం రోజున పోలీస్ స్టేషన్ నందు బాధ్యత స్వీకరించడం జరిగింది ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతలే లక్ష్యంగా శక్తి వంచన లేకుండా పనిచేస్తానని తెలియజేశారు ముఖ్యంగా ట్రాఫిక్ ప్రధాన సమస్యగా ఉందని నా దృష్టికి రావడం జరిగిందని దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టి ట్రాఫిక్ సమస్యను పరిష్కరిస్తానన్నారు అసాంఘిక కార్యక లాపాలకు పాల్పడే వారి నీ ప్రజలు స్వచ్ఛందంగా గుర్తించి మాకు సమాచారం ఇవ్వాలని కోరారు.

కార్వేటినగరంలో ఆజాద్కా అమృత్ మహోత్సవం

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటినగరం మండలంలో జరుగు తున్న నా మట్టి నా దేశం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కార్వేటినగరం, కొల్లాగు ంట, అలత్తూరు గ్రామాలలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసినటువంటి నామటి నా దేశం(ఆజాద్కా అమృత్ మహోత్సవ) కార్యక్రమనకు ఎంపీడీవో మోహన్ మురళి, ఎంపీపీ లత బాలాజీ, సర్పంచ్ ధనంజయ వర్మ పాల్గొని ప్రతిజ్ఞ చేయి ంచారు. అనంతరం వారు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల జ్ఞాపకార్థకంగా ఈ ఆజాద్గా అమృత మహోత్సవాన్ని జరుపుకుం టున్నట్లు తెలిపారు. అదే విధంగా కాలుష్యాన్ని నివరణకు ప్రకృతిని కాపాడుకోవాలని అందుకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జాహ్నవి, పంచాయతీ ఈవో మణి, ఉప సర్పంచ్ శాంతి శేషాద్రి, మండల కోఆర్డినేటర్ ఏకాంబరం, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అమర వీరులకు ఘననివాళి



విశాలాంధ్ర - గంగవరం: మండలంలోని గుండుగల్లు గ్రామపం చాయతీ నందు నాభూమి నాదేశం కార్యక్రమాన్ని సర్పంచ్ ఎం.వెంకటరమణ ఆధ్వ ర్యంలోప్రారంభించడం జరిగినది ఈ కార్యక్ర మానికి ఎంపీపీ నీరు గట్టి వెంకటరమణ గారు,గ్రామస్తులు, ఉపాధి హామీకూలీలు, సచి వాలయ సిబ్బంది,వాలంటీర్లు ఈ కార్యక్రమంలో పాల్గొని వసుదకు వందనం సమర్పించి గుండుగల్లు గ్రామపంచా యతీ తరపు కళశాన్ని ఊరేగింపుగా తీసుకువస్తూ అమరవీరులకు నివాళులు అర్పించి శిలాఫలకాన్ని జాతికి అంకితం చేయడమైనది.

విద్యా సంస్థలహబ్‌గా ఆంధ్రప్రదేశ్



విశాలాంధ్ర - పలమనేరు : స్థానిక పట్టణంలోని శ్రీ వర్ర చెన్నారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యొక్క 40 వ వార్షికోత్సవ కార్యక్రమానికి పలమనేరు నియోజకవర్గ ఎమ్మె ల్యే డాక్టర్ వెంకటే గౌడ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడు తూ.... ఈ కళాశాల ప్రైవేట్ కళాశాలలకు దీటుగా ప్రతీ సంవత్సరం ఉత్తమ ఫలితాలు సాధించడం అభినం దనీయం అన్నారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఏఎంసీ చైర్మన్ హేమంత్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ పవిత్ర మురళీకృష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్లు చాన్మా కమల్, కిరణ్, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ చెంగారెడ్డి, గంగమ్మ గుడి చైర్మన్ నరేష్, సింగల్ విండో చైర్మన్ రఘునాథ్, మాజీ ఏఎంసీ చైర్మన్ ప్రహ్లాద,కౌన్సిలర్లు కోదండ రామయ్య, బిఆర్సి కుమార్, నాగరాజా ,రవి,రమేష్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, హైదర్, మున్నా, రహీమ్ ఖాన్, మూర్తి,శ్యామ్, ముజ్జు, ప్రిన్సిపాల్,వైస్ ప్రిన్సిపాల్ విజయ శేఖరం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు భాష సేవ అభినందనీయం

విశాలాంధ్ర - పలమనేరు : తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి చేస్తున్న భాషా సేవ ఎనలేనిదని పూర్వ సిబిఐ జాయింట్ డైరెక్టర్ వి.వి లక్ష్మీనారాయణ అన్నారు. శుక్రవారం ఆయన కళామందిరంను సందర్శించారు. కళా మందిరంలో విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని వందలాది కార్యక్ర మాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షు కార్యదర్శిలు పి తులసీనాథం నాయుడు పుష్పాలు లక్ష్మీ నారాయణని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆకుల గజేంద్ర, మాధవరెడ్డి, శివశంకర్ రెడ్డి, జొన్నవిత్తుల శ్రీరామ చంద్రమూర్తి, నరేంద్ర, సుదర్శన చారి,భూపాల్ రెడ్డి,లక్కన పల్లె శ్రీని వాసులు రెడ్డి, పవన్ తదితరులు పాల్గొన్నారు.

----- 13 నుండి 15 వరకు ప్రతి ఇంటిపై -----

జాతీయ జెండా ఎగరాలి: కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు : ఈనెల 13 నుండి 15 తేదీ వరకు ప్రతి ఇంటిపైన జాతీయ జెండా ఎగరవేయాలని జిల్లా కలెక్టర్ సగిలి షన్మో హన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అజాధి కా అమృత మహోత్సవ ము లో భాగంగా ఈ నెల 13వ తేదీ నుండి 15వ తేదీ వరకు జిల్లాలోని ప్రతి ఇంటి పై జాతీయ జెండా ఎగురవేయాలని ప్రజ లకు చూచించారు. పట్టణంలోని పోస్ట్ ఆఫీసుల నందు జాతీయ జెం డాలు అందుబాటులో ఉన్నాయని, రూ. 25 అందజేసి ప్రతి ఒక్కరూ తీసుకొని వారి ఇండ్ల పై జాతీయ జెండా ఎగరవేల ఎగరవేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

విద్యార్థులను అలరించిన జానపదగీతాల అవగాహన

విశాలాంధ్ర - ఐరాల : ఐరాలమండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు శుక్రవారం ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి కోమల అధ్యక్షతన మన సంస్కృతి కళా సంస్థ తిరుపతి వారిచే విద్యార్థులకు బుర్రకథలు ,ఒగ్గు కథలు, హరికథలు ,వీధి నాటకాలు,తోలుబొమ్మ లాటలు, చెక్క భజనలు ,పండరి భజనలు, గొబ్బి పాటలు,కోలాటాలు మొదలగుజానపదాలు ఆనాటి పల్లె ప్రజల జీవన విధానంలోని ఆచ రాలు, వ్యవహారాలు, సాంప్రదాయాలు నుండి పుట్టినవే జానపదాలు ఈ జానపదకళలుకాపాడుకోవాల్సిన అవసరం ఉందని తెలియజేస్తూ , జానపద గీతాల అవగాహనతో పాటు అమ్మ గొప్పతనాన్ని ,చదువు విలువ, ఆరోగ్యం,పరిశుభ్రత, పర్యావరణం పరిరక్షణ మొదలగు వాటిపై సంస్థ అధ్యక్ష ,కార్యదర్శులు మరియు గాయకులు రంగాని సహదేవ నాయుడు, కలకట రెడ్డెప్ప లు విద్యార్థులకు అవగాహనతో పాటు పాటలు పాడి విద్యార్థులను అలరింపజేసిరి. ఈ కార్య క్రమంలో కళాకారులు జీను రాజశేఖర్, పూసల నరసింహులు సంస్థ గౌరవ సలహాదారులు పుష్పా మనోహర్ స్వచ్ఛంద సేవకులు అనంత్ కుమార్ పాఠశాల ఉపాధ్యాయ బృందం , విద్యార్థులు పాల్గొన్నారు.

గణనాధుని సేవలో ఎస్పీ రిశాంత్ రెడ్డి

విశాలాంధ్ర - ఐరాల : స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి దర్శనా ర్థం చిత్తూరు ఎస్పీ రీశాంత్ రెడ్డి కాణి పాకం విచ్చేశారు. నీ ఆలయ చైర్మన్ ఏ మోహన్ రెడ్డి వివో ఏ వెంకటేశు స్వాగతం పలికి ప్రత్యేక దర్శనం కల్పించారు. అనంతరం వేద పండితులచే ఆశీర్వచనం, స్వామివారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ ఎస్వి కృష్ణారెడ్డి, ఏం ప్రిన్సెక్టర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ కేర్ హెూమియోపతి ఉచిత వైద్యశిబిరం



విశాలాంధ్ర - ఐరాల : స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం ఆస్థాన మండపం నందు శుక్రవారం డాక్టర్ కేర్ హెూమి యోపతి ఉచిత వైద్య శిబిరాన్ని దేవస్థానం చైర్మన్ ఏ .మోహన్ రెడ్డి మరియు ఈవో వెంకటేశు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి విశేష స్పందన వచ్చింది. లకు మరియు పరిసర గ్రామస్తులకు ఈ వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి, పర్యవేక్షకులు రంగస్వామి, హెూమియోపతి డాక్టర్లు అనిల్ కుమార్, హైమా గని తదితరులు పాల్గొన్నారు.

త్యాగధనుల ఫలితమే దేశానికి స్వాతంత్ర్యం

విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు : ఎందరో త్యా గధనులు పోగొటు కున్న వారి ప్రాణాల ఫలితమే మన దేశానికి స్వాతంత్రం లభించి ప్రజలు ప్రజాస్వామ్యంలో జీవిస్తున్నారని ఎంపీపీ అనిత అన్నారు. అజాతీకా అమృత మహోత్సవంలో భాగంగా గంగా ధర మండలం బుక్కాపట్నం గ్రామ ంలో స్వాతంత్రం కోసం పోరాడి ప్రాణాలర్పించిన నేమ్ బోర్డు ను ఎంపీపీ ఆవిష్కరించారు. ఈ కార్యక్ర మంలో పంచా యతీ కార్యదర్శి వెంకటరమణ, ఇంజనీరింగ్ అసిస్టెం ట్ మోహన్, ఫీల్డ్ అసిస్టెంట్ అన్నామలై, అంగన్వాడి టీచర్ డిల్లెమ్మ, స్వేత,పలువురుసచివాలయం ఉద్యోగులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్నకు పాలాభిషేకం

విశాలాంధ్ర - సోమల : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలకు అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నానన్నారు. ఈ క్రమంలో నే కందూరు, పొదల కుంట పల్లి గ్రామాల్లో జగన్మోహన్ రెడ్డి ,మరియు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చిత్ర ప టాలకు సర్పంచ్ లు మసూద్, జయరామ్ ఆధ్వర్యంలో మహిళలు పాలాభిషే కం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రాణాలు పోయేదాకా పట్టించుకోరా

గుంతల మయంగా మారిన జాతీయ రహదారులు

విశాలాంధ్ర - గుడిపాల : మండలంలోని పలు జాతీయ రహదారులు గుంతల మయంగా మారి ప్రాణాలు పోతున్న పట్టించుకునే నాధులే కరువయ్యారు చిత్తూరు ప్రజలు బెంగుళూరు టు చెన్నై జాతీయ రహదారి అయిన పానాటూరు అనుపు దమ్మెపల్లి క్రాస్ గ్రట్రాల్ మెట్ట రోడ్డులు గుంతల మయంగా మారి పడి లేచే గాయాలు ఫాలో అవుతు న్నారు. ముఖ్యంగా వర్షం వచ్చినప్పుడు రాత్రి వేళలో వాహనం వాహ నదారులు అతివేగంతో ప్రయాణించడం వల్ల వచ్చే వాహనాలకు ప్రమాదాలకు గురై కొంత మంది ప్రాణాలు కూడా పోయిన సంఘ టన లు మెండుగా ఉన్నాయి ఇకనైనా సంబంధిత అధికారులు స్పందిం చి రోడ్ల మరమ్మత్తు చేపట్టడం లేక చూచుక బోర్డులను ఏర్పాట్లు చేయవ లెననిఇటు ప్రయా ణికులు అటు వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు.

దొంగతనానికి పాల్పడిన ముగ్గురు నిందితులు అరెస్ట్

విశాలాంధ్ర - పలమనేరు : ఇంటిలో దొంగతనానికి పాల్పడిన ముగ్గురు వ్యక్తులను పోలీసులు పట్టుకుని అరెస్ట్ చేసిన సంఘటన చోటుచేసుకుంది. డీఎస్పీ సుధాకర్ రెడ్డి ఆదేశాల మేరకుపలమనేరు అర్బన్ సిఐ చంద్రశేఖర్ కథనం మేరకు వివరాలు ఇలా... పాతపేటలోని ఎస్టి కాలనీలో నివాసం ఉంటు న్న శోభన్ బాబు కుమారుడు ప్రవీణ్ అతని అత్తగారైన ధనమ్మ ఆరో గ్యం బాగా లేనందువలన సిఎంసి ఆసుపత్రికి రావడం పోవడం జరిగింది. అం దులో భాగంగా ఇంటికి తాళాలు వేసిన ఇంటిలో ఉన్న బీరువాలో ఉన్న బం గారు నగదు దొంగతనానికి పాల్పడిన జలీల్ (49) గుడియాత్తం మండలం తిరునగర్ కల్లూరు గ్రామం వేలూరు డిస్ట్రిక్ట్ అహ్మద్ భాషా(31) తమిళనాడు రాష్ట్రంలోని పోన్నియమ్మన్ కోయిల్ వీధి ఒకటవ వార్డు విరించిపురం ఆనై కట్ వేలూరు డిస్ట్రిక్ట్ షాహిద్ భాష(20) అన్నమయ్య జిల్లా బని నికొండ కాలనీకి చెందిన వాడు. వీరి ముగ్గురిని మదనపల్లి రోడ్డు లోని గుండుబాయి వద్ద పట్టుకుని విచారించగా దొంగత నానికి సంబం ధించిన వస్తువులు మెడ చైను 1 ఉంగరం1 ముక్క పుడక 1 మొత్తం వస్తువులు బరువు 10 గ్రాములు బంగారం విలువ రూ :30వేలు ఉందని ఎస్ఐ సుబ్బారెడ్డి తెలిపారు. పై తెలిపిన వారిని పట్టుకుని వారి వద్ద నుండి బంగారు రికవరీ చేసి కోర్టులో హాజరు పరిచి రిమాండ్కు పంపడమైనదని పోలీసులు తెలిపారు. మరొకరు పరారీలో ఉన్నారు. మిగిలిన బంగారు రికవరీ చేయవలసి ఉందనిపోలీసులు తెలిపారు.

శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి జెడి లక్ష్మీనారాయణ పూజలు



విశాలాంధ్ర - పలమనేరు : స్థానిక పట్టణంలోని సరస్వతి కేఫ్ ఎదురుగా ఉన్న శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి శుక్రవారం ఉదయం సిబిఐ మాజీ జాయి ంట్ డైరెక్టర్ జెడి లక్ష్మీనారాయణ మొదట అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేశారు. అనంతరం శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వ హించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దక్షిణాదిలో ముఖ్యంగా భారతదేశంలో చెప్పుకోవాలంటే శ్రీ కృష్ణదేవరాయల గురించి ప్రజల యొక్క నాడి తెలిసిన రాజు అని తెలిపారు. కవులను పండితులను ప్రోత్సహించి వారి ద్వారా ప్రజలకు ఉపయోగపడే విధంగా తెలిపారు. తెలుగు భాష యొక్క ఉపయోగపడే అనేక భాషలను ప్రతిభను దేశభాష లందు తెలుగు లెస్స ఈరోజు మాట్లాడుతున్నామంటే శ్రీకృష్ణదేవ రాయల సూత్రధారి అని అన్నారు. ఆ మహానుభావుడు స్ఫూర్తి ని పొంది మనం కూడా అలాంటి అడుగుజాడల్లోయువతవారిని స్ఫూర్తిగా అనుసరించాల న్నారు. ఆ మహానుభావుల విగ్రహాల ను ఏర్పాటు చేసుకోవాలన్నారు. అనంతరం ఆకుల గజేంద్రకు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ఆకుల గజేంద్ర మాట్లాడు తూ... శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి పూలమాలలో వేసిన సిబిఐ మాజీ డైరెక్టర్ లక్ష్మీనారాయణ కు పాదాభి వందనాలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకుల గజేంద్ర, పవన్,మాజీ డిసిసి అధ్యక్షులు సుధాకర్, సుబ్బ నాగయ్య, శంకర ,కిరణ్, పి జె సి బాబు, నరేష్,శ్యామ్,అరుణ్, కోటి, రఘునాథ్, మునిరాజా, గణేష్, లక్ష్మీపతి, జన, వెంకటరమణ,జానకి, జనార్ధన్, పుష్పాల వెంకటే శ్వర్లు,రిటైర్డ్ టీచర్ వెంకటరమణ, ఇంటి సంపత్, సోమన్న, భాస్కర్, రవి, హరీష్,కిషోర్,చంద్ర, రఘు,సంపత్, సుబ్రహ్మణ్యం ,బుజ్జి, పాల్గొన్నారు.

విశాలాంధ్ర
తిరుపతి జిల్లా



పోలేరమ్మ జాతరను రాష్ట్ర పండగా గుర్తిస్తూ జీవో విడుదల: నేదురుమల్లి

విశాలాంధ్ర - తిరుపతి : వెంకటగిరి గ్రామశక్తి శ్రీ పోలేరమ్మ తల్లి జాతరను రాష్ట్ర పండుగ గుర్తిస్తూ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి జీవో విడుదల చేశారని వైఎస్ఆర్సిపి తిరుపతి జిల్లా అధ్యక్షుడు వెంకటగిరి నియోజకవర్గ సమన్వ యకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి తెలిపారు. నేదురుమల్లి నివా సంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. వెంకట గిరికి ఎంతో ప్రతి ష్టాత్మకమైన పోలేంరమ్మ తల్లి జాతరను రాష్ట్ర పండుగ అడిగిన వెంటనే సీఎం వైఎస్ జగన్మో హన రెడ్డి అమలు చేయడంపై కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. వెంకటగిరి రాజాల సహకారంతో పోలేరమ్మ తల్లి జాతరను సాంప్రదాయ బద్ధంగా నిర్వహించేందుకు ముందస్తు ప్రణా ళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం స్థానిక నేదురుమల్లి బం గాళాలో బాణ సంచా పేల్చి హర్షం వ్యక్తంచేశారు. అనంతరం కీర్తిశే షులు డాక్టర్ నేదు రుమల్లి జనార్ధన్ రెడ్డి విగ్రహం వద్ద జోహార్ తెలియ జేశారు. అనంతరం వెంకటగిరి పోలేరమ్మ తల్లి జాతరను రాష్ట్ర పండగ జీవోవిడుదల చేయడంపై పోలేరమ్మగుడిలోప్రత్యేక పూజలు నిర్వహించారు.

వెంకటగిరిలోకి ఐక్యత విజయ పదం పాదయాత్ర

విశాలాంధ్ర - తిరుపతి: వెంకటగిరి పట్టణంలోకి ఐక్యత విజయపథం పాదయాత్ర ద్వారా విచ్చేసినశ్రీ శ్రీ విజయకుమాకి బంగరుపేట ప్రారం భంలో శాలువాలు కప్పి , పుష్ప గుచ్ఛము ఇచ్చి స్వాగతము పలు కుతున్న గిరిజన ఐక్యవేదిక అధ్యక్షులు మోపురు. అడివయ్య మరియు కార్యదర్శి తుమ్మురు.శ్రీనివాసులు మరియు కమిటీ మెంబెర్ లు శివయ్య, రమణ య్య రామచంద్రయ్య మరియు గిరిజనులు పడుతున్న సమస్య లను విజయకుమార్ వారికి లెటర్ ద్వారా వివరించి సమస్య ల పరిష్కా రం కోసం విన్నవించుకున్నారు.

శ్రీ మూలస్థాన ఎల్లమ్మ దేవాలయ పునఃనిర్మాణాన పనులపై సమీక్ష

విశాలాంధ్ర - చంద్రగిరి : తొందరలో శ్రీకారం చుట్టనున్న శ్రీమూల స్థాన ఎల్లమ్మ ఆలయ పునః నిర్మాణ పనులు ప్రారంభించడంపై ఆలయం లో ఆలయ చైర్మన్ యారాశి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. 21న బాలాయణము తదితర అంశాల గురించి ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ, తిరుమల తిరుపతి దేవస్థానం అధికారు లతో, ఆలయ పునః నిర్మాణ పనులు చేపట్టే కాంట్రాక్టర్‌తో చైర్మన్ కమిటీ సభ్యులు చర్చిం చారు. ఎట్టకేలకు అమ్మవారి ఆలయ పునర్నిర్మాణం పను లు ఆగస్ట్ 21 నుండి ప్రారంభం కానున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి పుట్టారామ కృష్ణారెడ్డి, అధికారులు, పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు. ఆలయ పునఃనిర్మా ణానికి దాతలు విరాళం.అమ్మవారి ఆలయ పునఃనిర్మాణానికి తిరుపతి వాస్తవ్యులు శ్రద్ధ డెవలప్స్ కృష్ణమూర్తి, బాలాజీలు రు.ఒక లక్ష రూపా యలు విరాళాన్ని చైర్మన్ యారాశి చంద్రశేఖర్ రెడ్డి, కమిటీ సభ్యు లకు అందజేశారు. విరాళాల దాతలకు ఆలయ కమిట దర్శన భాగ్యం ఏర్పా టుచేసి తీర్థప్రసాదాలు అంది ంచారు.- అన్నదానం దాతలకు సన్మానం. ప్రతి శుక్రవారం అమ్మవారి ఆలయంలో నిర్వహించే అన్నదాన మహా కార్యక్రమానికి శుక్రవారం చంద్రగిరి పాతపేట అక్కగార్లకాలనీ కి చెందిన చిన్నగురవ చంద్రమౌళి రెడ్డి ఎంపిటిసి కుటుంబ సభ్యులు ఉదయదా తలుగా వ్యవహరించారు. అన్నదాన కార్యక్రమానికి ఉభయ దారులుగా వ్యవహరించిన చిన్న గురవ చంద్రమౌళి రెడ్డి కుటుంబ సభ్యు లకు దర్శన భాగ్యం ఏర్పాటు చేసి తీర్థప్ర సాదాలు అందించి ఆలయ కమిటీ వారిని సన్మానించారు. ఈ కార్యక్ర మంలో ఆలయ చైర్మన్ యా రాశి చంద్రశేఖర్ రెడ్డి ఆలయ అధికారి పుట్టా రామకృష్ణారెడ్డి, యంపిటిసి బుల్లెట్ చంద్ర మౌళి రెడ్డి కుటుంబ సభ్యులు, యంపిటిసి మాధవరెడ్డి, కోటిరెడ్డి, కుప్పిరెడ్డిభాస్కర్‌రెడ్డి,పార్లవల్లిచంద్రశేఖర్‌రెడ్డిభక్తులు పాల్గొన్నారు.

స్పందించిన అధికారులు
తాగునీరు పైప్ లైన్ పై కొత్త ఎయిర్ వాల్ ఏర్పాటు

విశాలాంధ్ర - వాకాడు: తీర ప్రాంత గ్రామా లకు వెళ్లే త్రాగునీరు పైపు లైన్లపై ఉన్న ఎయిర్ వాల్వు లీకై వృధాగా త్రాగునీరు పోతుండడంతో మంగళవారం విశాలాంధ్ర పత్రికలో ప్రచురించిన వృధాగా పోతున్న త్రాగునీరు పట్టించుకోని అధికారులు,కాంట్రాక్టర్లు అన్న కథనానికి స్పం దించిన వాకాడు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సురేష్ చౌదరి బుధవారం త్రాగునీరు పైపులైన్ల పై ఉన్న ఎయిర్ వాల్ కొత్తవి ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఈ సురేష్ చౌదరి మాట్లాడుతూ ఎప్పుడో ఏర్పాటు చేసిన ఎయిర్ వాల్వు తుప్పుతిని లీకేజీలు ఎక్కువగా వస్తున్నాయని వీటి అన్నిటికి మరమ్మత్తులు చేసి త్రాగునీరు వృధాగా పోకుండా ఆపి మండల ప్రజలకు పుష్కలంగా త్రాగునీరు అందిస్తామని ఆయన తెలిపారు.

విద్యుత్ సర్వీసులపై అసత్య సందేశాలను నమ్మొద్దు : ఎపిఎస్‌పిడిసిఎల్ సిఎండి

విశాలాంధ్ర- తిరుపతి : విద్యుత్ సర్వీసులకు సంబంధించి అపరి చిత వ్యక్తుల నుంచి వచ్చే సంక్షిప్త సందేశాలను నమ్మి వినియో గదారులు మోసపో వద్దని ఎపిఎస్ పిడిసిఎల్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ కె. సంతోష రావు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యుత్ కనెక్షన్లకు సంబంధించి వివిధ సంక్షిప్త సందేశాలతో వినియోగదారులను మోసగిం చేందుకు ప్రయత్నిస్తు న్నట్లు ఫిర్యాదులు అందుతు న్నాయని తెలిపారు. విద్యుత్ సర్వీసు నంబరు విద్యు త్ కార్యాలయంలో అప్డేట్ కాలేదని, కనుక సర్వీసును వెంటనే తొల గించబడుతుందని, అలాగే విద్యుత్ బిల్లు చెల్లించని కారణంగా సర్వీసు తొలగించబడుతుందని, వెంటనే మొబైల్ నంబ రుపై సంప్రదించాలని కోరుతూ మోసగాళ్ళ మొబైల్ నంబరుతో కూడిన సంక్షిప్త సందేశాలు వినియోగదారులకు అందుతు న్నాయన్నారు. ఆ నంబరుకు కాల్ చేసిన సందర్భా ల్లో నగదును బదిలీ చేయా లని కోరుతూ వినియో గదారులను మోసగించడం జరుగుతోం దన్నారు. ఇటువంటి మోసపూరిత సందేశాలను వినియోగ దారులు నమ్మవద్దని సూచించారు. విద్యుత్ సర్వీ సులకు సంబంధించిన సమాచారాన్ని తెలుసుకు నేందుకు వీలుగా వినియోగదారులు తమ సమీ పంలోని విద్యుత్ సిబ్బందిని కానీ, అధికారులను గానీ సంప్రదించాలని కోరారు. విద్యుత్ సమస్యల పరిష్కారానికై వినియోగదారులు టోల్-ఫ్రీ నంబరు: 1912 లేదా 1800 425 155333కు కాల్ చేసి విద్యుత్ సమస్యలను పరిష్కరించుకోవచ్చని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

స్పందించిన సర్పంచ్

- తీపలపూడి గ్రామంలో గ్రావెల్ రోడ్డులు ఏర్పాటు
- పాఠశాలకు తన సొంత నిధులతో మరమ్మత్తులు

విశాలాంధ్ర - వాకాడు: మండల పరిధిలోని తీపలపూడి గ్రామం అభివృద్ధికి నోచుకోక గ్రామ ప్రజలు ఇబ్బంది పడుతున్న తరుణంలో గతవారం విశాలాంధ్ర పత్రికలో ప్రచురించిన అభి వృద్ధికి ఆమడదూరంలో తీపలపూడి గ్రామం,చినుకు పడితే గ్రామ మంతా బురదమయం అన్న కథనానికి స్పందించిన రావిగుంట పాలెం సర్పంచ్ అజిత్‌కుమార్‌రెడ్డి వెంటనే గ్రామ పంచాయతీ నిధులతో గ్రావెల్ రోడ్డును మరియూ తన సొంత నిధులతో చిన్నపిల్లలు చదువుకునే పాఠశాల మరమ్మత్తులు చేయిస్తున్నట్లు గ్రామంలో ఏసమస్య ఉన్న తక్షణం పరిష్కరి స్తామని అజిత్ రెడ్డి అన్నారు ఆయన విశాలాంధ్ర ప్రతినిధులతో మాట్లాడుతూ రావి గుంటపాలెం పంచాయతీ పెద్ద పంచాయతీ అని చాలా వీధులలో సిమెంటు రోడ్లు కూడా ఏర్పాట్లు చేయవలసి ఉందని కొన్నిచోట్ల కల్వర్టులు కూడా జన్మించాలని అయితే పంచా యితీకి నిధులు కొరత ఉండటం వలన అభివృద్ధి కార్యక్రమాలు చేయడం ఆల స్యం అవుతుందని పంచాయితీ పరిధిలో ఉన్నటు వంటి సమస్యలు ఏవైతే ఉన్నాయో పొలానికి వెళ్లే రోడ్డు,స్మశాన వాటిక అన్నిటి మీద గూడూరు శాసనసభ్యులు ద్వారా జిల్లా మంత్రి దృష్టికి తీసుకుని వెళ్లి ప్రత్యేక ప్యాకేజీ నిధులు తెచ్చి పంచా యతీ పరిధిలో మిగిలి ఉన్న సమస్యలు అన్నిటినీ పరిష్కరిం చేందుకు కృషిచేస్తామని ఆయన తెలిపారు.

నిర్విరామంగా కొనసాగుతున్న అన్న క్యాంటీన్

విశాలాంధ్ర - తిరుపతి: వెంకటగిరి పాత ఆఫీస్ వద్ద 312 రోజులు నిర్విరామంగా కొనసాగుతున్న ఎన్టీఆర్ అన్న క్యాంటీన్‌ను మండల కేంద్రం నందు ఆటోస్టాండ్ వద్ద 14వ రోజులుగా నిర్విరామంగా కొనసాగుతున్న ఎన్టీఆర్ అన్న క్యాంటీన్టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పేద ప్రజల ఆకలి తీర్చేందుకు కురుగొండ్ల రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తన సొంత నిధులతో వెంకటగిరి పట్టణం నందు పాత ఆఫీస్ వద్ద మరియు రాపూరు పట్టణ ములోని ఆటోస్టాండ్ వద్ద ఎన్టీఆర్ అన్న కాంటీన్ల ద్వారా 5 రూపాయలకే రుచికరమైన, పరిశుభ్రమైన కలిగిన భోజనం పెట్టి పేద, బడుగు, బలహీన వర్గాలకు భోజన వసతి కల్పిస్తున్నారు.

పెళ్లకూరు మండలంలో నాభూమి నాదేశం

విశాలాంధ్ర - తిరుపతి: పెళ్ళకూరు ఎండలంలోని నెలబల్లి, కొత్తూరు, చెంబెడు, పెళ్ళకూరు గ్రామాలలో స్వాతంత్ర సమరయో ధులు, దేశభక్తులు, సైనికులు మొదలైన అమరవీరులను స్మరిం చుకుంటూ వారి స్ఫూర్తిని ప్రజలకు తెలియజేస్తూ ఎంపీపీ పోలంరెడ్డిశేఖర్‌రెడ్డి ,ఎంపీడీవో సురేష్ బాబు ఆధ్వర్యంలో శిలాఫ లకాలను ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా శేఖర్ రెడ్డి మాట్లా డుచూ,ఈ కార్యక్రమం 16వ తారీకు దాకా ప్రతి గ్రామంలో నిర్వ హించి అన్ని గ్రామాల మట్టిని సేకరించి చివరిగా పెల్లకూరులో వారి పేర్లుతో శిలాఫలకాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో మం డల వ్యవసాయ అధికారి ప్రవీణ, ఏ పి ఎం ముని రాజా, పం చాయతీ కార్యదర్శి మధు మోహన్ దాస్, సర్పంచ్ సంచి కృష్ణయ్య, ఎంపీ డీవో కార్యాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

సంఘ మిత్ర రైలు స్టాపింగ్ ఇవ్వండి

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : సూళ్లూరు పేటజి వాసులు ,శ్రీహరి కోట ఉద్యోగులు కానీ బెంగు ళూరు వెళ్ళడానికి డైరెక్ట్ రైలు సదుపాయం లేదు, శ్రీహరికోట - బెంగుళూ మధ్య నడిచే కర్ణాటక బస్సు పైనే ఆధార పడాల్సిన పరిస్థితి నెలకొని ఉంది, ప్రయాణికుల సౌకర్యార్థం ఇస్రో ఉంద్యోగులకు అనుకూలంగా ,సూళ్లూరు పేట వాసులకే కాకుండా శ్రీసిటీ వంటి సెజ్‌లో విస్తరించి ఉన్న పరిశ్రమలను దృష్టిలో ఉంచుకొని ట్రైన్ వసతి కల్పించాల్సిన అవసరం ఉంది,పాట్నా నుండి సూళ్లూరుపేట, చెన్నై మీదుగా బెంగుళూరు వెళ్లే సంఘమిత్ర ఎక్స్ ప్రెస్ రైలుకు సూళ్లూరుపేట లో స్టాపింగ్ ఇవ్వాలని సూళ్లూరుపేట రైల్వే యూజర్స్ అస్సోసియేషన్ కోరుతుంది, ఎంపీ గురుమూర్తి రైల్వే అధికా రులతో మాట్లాడి సూళ్లూరుపేట లో సంఘమిత్ర రైలు ను ఆపించడానికి చొరవ చూపాలని సూళ్లూరుపేట రైల్వే యూజర్స్ అస్సోసియేషన్ అధ్యక్షులు కాళహస్తి సుబ్రహ్మణ్యం ,కార్యదర్శి రవీంద్ర విజ్ఞప్తి చేస్తున్నారు.

టీడీపీతోనే పేదల జీవితాల్లో వెలుగు
-పట్టణ అధ్యక్షులు విజయకుమార్

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: తెలుగుదేశం పార్టీతోనే పేదల జీవితాల్లో వెలుగు సాధ్యమని ఆ పార్టీ శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షులు విజయకుమార్ చెప్పారు. రాష్ట్ర కమిటీ సూచనల మేరకు శుక్రవారం శ్రీకాళహస్తి పట్టణంలోని 10వ వార్డు పరిధిలో పట్టణ అధ్యక్షురాలు సుమతమ్మ, క్లస్టర్ ఇన్ ఛార్జి మిన్నల రవితో కలసి టీడీపీ మినీ మేనిఫెస్టోపై ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ... వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపిస్తే మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తామన్నారు. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచి తంగా ఇస్తామన్నారు. అదేవిధంగా ప్రతి ఇంటికి కొళాయి కనెక్షన్ ఇస్తా మని ఆయన తెలిపారు. ఇక 18 నుంచి 59 ఏళ్ల వయసు గల వారికి ప్రతి నెలా రూ.1,500 ఇస్తామన్నారు. రైతులకు ఏడాదికి రూ.20వేలు అందచేస్తామన్నారు. ఇలా అనేక సంక్షేమ పథకాలను అమలు చేయనున్న టీడీపీని వచ్చే ఎన్నికల్లో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇక 'మహాశక్తి' గురించి ఇంటింటికీ వెళ్లి వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ అనిత, మల్లీశ్వరి, శ్రీలక్ష్మి, సరోజనమ్మ, సుజాత, చంద్రకళ, నందు 10వ వార్డు ఇంచార్జి మస్తాన్ , షాకీర్ అలీ, సతీష్, రమేష్, భాషా తదితరులు పాల్గొన్నారు.

పురవీధుల్లో స్వాతంత్ర్య సమరయోధుల సంస్మరణ ర్యాలీ

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : స్వాతంత్ర్య సమరయోధుల సంస్మరణ ర్యాలీని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల నందు జాతీయ సేవా పథకం, డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ వారు శుక్రవారం ఘనంగా నిర్వ హించారు. ఆజాదిక అమృత్ మహోత్సవం నా భూమి నా దేశం కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల నందు జాతీయ సేవా పథకం, డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ వారి సం యుక్త ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుల సంస్మరణ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపాల్ డాక్టర్ బి రాజ శేఖర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులు, అమరవీరుల పాత్రను కొనియాడుతూ నేటి యువతకు ఆదర్శంగా నిలిచిన వారి జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించి ర్యాలీకి నాంది పలికారు. ఈ ర్యాలీ కళాశాల నుండి ప్రారంభమై తెలుగు గంగ కాలనీ, విచ్చటూర్ రోడ్డు వరకు సాగింది.. స్వాతంత్ర్య సమరయోధుల నినాదాలతో ర్యాలీ ఆద్యాం తం ఉత్సాహంగా కొనసాగింది. ఇందులో భాగంగా విద్యార్థులు జాతీయ జెండాలను ప్రజలకు పంచి చైతన్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతు భరోసా కేంద్ర సిబ్బందికి పంట కోత ప్రయోగాలపై శిక్షణ కార్యక్రమం



విశాలాంధ్ర - వరదయ్యపాలెం : చిన్నపాండూరు రైతు భరోసా కేంద్రం నందు వరదయ్య పాలెం మండలం రైతు భరోసా కేంద్రం సిబ్బందికి మండల స్థాయి పంట కోత ప్రయోగాలు పై ఒక రోజు శిక్షణ కార్యక్రమం ను నిర్వహించడం జరిగింది ,ఈ కార్యక్రమం నందు పంట కోత ప్రయో గాల వల్ల దిగుబడి అంచనా మరియు ఆర్.బి. కె. స్థాయిలో జరుగు వ్యవ సాయ మరియు అనుబంధ శాఖల కార్యక్రమాల గురించి సమీక్ష నిర్వ హించడం జరిగింది.ఈ కార్యక్రమంకు గాను సత్యవేడు సహాయ వ్యవ సాయ సంచాలకులు జె.సుబ్రమణ్యం , మండల వ్యవసాయ అధికారిని సుహర్ లత , సహాయ గణాంక శాఖ అధికారిని ప్రసూన మరియు అర్‌బికె సిబ్బంది హాజరయ్యారు.

దేశభక్తిపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: భారత 77వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని సిటిజెన్స్ వెల్ఫేర్ ఫోరం, యునైటెడ్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్టర్స్ కౌన్సిల్ సంయుక్తంగా శుక్రవారం శ్రీకాళహస్తి పట్టణం కొత్తపేటలో గల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశా లలో విద్యార్థులకు దేశభక్తిపై వ్యాసరచన, నృత్య, పాటలు, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్ర బాబు అధ్యక్షతన ఈ వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమానికి ముక్క ంటి ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీని వాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్వాతంత్రం తెచ్చేందుకు ఎందరో నాయకులు వీరోచిత పోరాటాలు చేశారన్నారు. విద్యార్థి దశ నుంచే దేశభక్తి కలిగి ఉండాలన్నారు. సిటిజన్స్ వెల్ ఫేర్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలా వేంకటేశ్వ రరావు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినందుకు ప్రత్యేకంగా అభినం దనలు తెలియజేశారు. కాగా విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి నృత్యప్రదర్శనలు ఆహూతులను అలరించాయి. పోటీల్లో పాల్గొన్న బాలికలను ప్రతిభా పురస్కారములతో సత్కరించారు. ఉపాధ్యాయు లను సత్కరించి గురు వందనం చేశారు. ఈ కార్యక్రమంలో సౌభా గ్యలక్ష్మి, సౌదామిని, నిర్మల, గోపాలకృష్ణ, రమణ, స్వప్న, సునీత, భూలక్ష్మి, యంజీ బాలాజీ, కుసుమ గణేష్, గరికపాటి రమేష్, ఉదయ్ భాస్కర్, సుధాకర్ రావు, సుజా తమ్మ, వెంకాయమ్మ, కోలా సంగీ త, రాధిక, ప్రభాకరరెడ్డి, ఇస్మా యిల్, వసుపులేటి విశ్వ నాథం, ఫకీర్ రెడ్డి, మస్తాన్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

గోకుల కృష్ణ ఫార్మసీ కళాశాలలో జాతీయ స్థాయి సదస్సు

విశాలాంధ్ర -సూళ్లూరుపేట : స్థానిక గోకులకృష్ణ ఫార్మసీ కళాశాలలో శుక్రవారం అసోసియేషన్ అఫ్ ఫార్మాస్యూటికల్ టీచర్స్ అఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ శాఖ సహకారంతో కరెంట్ అచీవ్మెంట్స్ చాలెంజెస్ అండ్ ఫ్యూచర్ ప్రాస్పెక్టస్ అఫ్ డ్రగ్ డెలివరీ అనే అంశం మీద జాతీయ స్థాయి సదస్సు జరి గింది. ఈ కార్యక్రమాన్ని కళాశాల యాజమాన్యం శ్రీ.సి. శ్రీనివాసబాబా,శ్రీ.జి. బ్రహ్మయ్య మరియు అతిథు లు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బాలగాని పవన్ కుమార్ ప్రారంభ ఉపన్యాసం లో సదస్సు యొక్క ఆవశ్యకతను వివరించారు. ఆ తరువాత ముఖ్య అతి థులు డాక్టర్ కే. వెంకట రమణ మరియు డాక్టర్.డి.నరేంద్ర విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇలాంటి సదస్సులలో పాల్గొని కొత్త కొత్త విషయాలను తెలుసు కోవడం ఉపయోగకరంగా ఉంటుందని తద్వారా మరింత మెరుగ్గా చదువులో రాణించవచ్చని తెలిపారు. ముఖ్య ఉపన్యాసకులు డాక్టర్. దివిటీ రంగనాయకులు సదస్సు యొక్క ప్రాముఖ్యాన్ని మరియు డ్రగ్ డెలివరీ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. తదుపరి రిసోర్స్ పర్సన్ డాక్టర్ ప్రకాష్ కటకం 3డి ప్రింటింగ్ టెక్నాలజీ ఇన్ డ్రగ్ డెలివరీ అనే అంశాన్ని విద్యార్థులకు వివరించారు. అనంతరం సదస్సు సావనీర్ ని విడ ుదల చేసారు. వివిధ కళాశాలల నుంచి వచ్చిన విద్యార్థులు ఇ-ఫోస్టర్ ప్రెసెంటేషన్స్ మరియు ఓరల్ ప్రెసెంటేషన్స్‌లో పాల్గొన్నారు. సదస్సు ముగింపు కార్యక్రమంలో ఇ-ఫోస్టర్ ప్రెసెంటేషన్స్ మరియు ఓరల్ ప్రెసెంటేషన్స్ లో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్ మరియు మెమెంటో లను బహుకరించారు. ఈ సదస్సుకు వివిధ కళాశాలల నుంచి 650 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సదస్సులో ఏ.పి.టి.ఐ ఆంధ్ర ప్రదేశ్ శాఖ ఆఫీస్ బేరర్లు మిస్సెస్.కే.హిమబిందు, డాక్టర్ బి.జ్యోతి, గోకుల కృష్ణ ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ముచ్చుకాయల సురేష్, నారాయణ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హరినాథ బాబా, సెవెన్ హిల్స్ కాలేజీ అఫ్ ఫార్మసీ ప్రొఫెసర్ అండ్ హెడ్ డాక్టర్ కే.శరవణకుమార్ మరియు వివిధ కళాశాలల నుండి అధ్యాపకులు పాల్గొన్నారు.

అభివృద్ధిని కొనసాగించేందుకు మరోసారి పట్టం కట్టండి

---- చెవిరెడ్డిహర్షిత్‌రెడ్డి ----

విశాలాంధ్ర - రామచంద్రాపురం : జగనన్న అందించే సంక్షేమం ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సేవలను గుర్తించి మరోసారి పట్టం కట్టాలని చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు శు క్రవారం గడప గడపకు మనప్రభుత్వం కార్యక్ర మం భాగంగా మండలపరిధిలోని గంగిరెడ్డి పల్లి పంచాయతీ తోకగుట్ట ఇండ్లు, గంగిరెడ్డి పల్లి, హరిజనవాడ,పద్మావళ్ళిపురం, ఆది ఆంధ్ర వాడలల్లో పాల్గొన్న హర్షిత్‌కు డివిజనల్ అధ్యక్షుడు పాలపర్తి బాబు యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా మేళతాళాలతో పూల వర్షం కురిపించి ఆత్మీయ స్వాగతం పలికారు గడప గడపలో మహిళలు కర్పూర హారతులు పట్టి ఆత్మీయతను పంచారు గత నాలుగేళ్లుగా చేసిన మేలును వివరి స్తూ చేయాల్సిన పనుల గురించి తెలుసుకుంటూ హర్షిత్ ముందుకు సాగారు చెవిరెడ్డి కుటుం బమంటే తమ కుటుంబంలో భాగంగా ఆదరిస్తామన్న గంగిరెడ్డి పల్లిప్రజలు డప్పులు, టపాకాయలు మోతతో పూలపై నడిపించి తీసుకు వెళ్లిన హర్షిత్ ఎక్కడి సమస్యలకు అక్కడే పరిష్కారం చూపిస్తూ జనంతో మమేకమయ్యారు ఎక్కడికక్కడ గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేసి మ్రొక్కు కున్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పీలం భారతి శివన్నారాయణ,ఎంపిపి ఏవి బ్రహ్మానంద రెడ్డి, జడ్పీటిసి వల్లేటి డిల్లీ రాణి, మాజీ ఎంపిపి అత్తూరు దామోదర్ రెడ్డి, మండల ఇన్చార్జి గణపతి నాయుడు వైఎస్ఆర్ సిపి నాయకులు వల్లేటి భానుకుమార్ రెడ్డి,ఎంపిటిసి సభ్యులు గొబ్బిళ్ళ మునేంద్రబాబు, కొట్టే చంద్రశేఖర్ రెడ్డి, ఎద్దుల రాజేష్, డివిజనల్ అధ్యక్షులు ,ముచ్చేలి భాస్కర్ రెడ్డి, చిట్టిబాబు నాయుడు, మోదుగ పాళ్యం యశ్వంత్ రెడ్డి, గజేంద్ర రెడ్డి, శేషాద్రి రెడ్డి,బి వెంకట్రా మయ్య, తాసిల్దార్ చిన్న వెంకటేశ్వర్లు,ఆర్ ఐ కృష్ణమ్మ,ఎపిఎం రాధమ్మ, విఆర్‌ఓ నాగజ్యోతి, పంచాయతీ కార్యదర్శులు పద్మారాణి, శ్రీకాంత్, గ్రామ, సచివాలయం వాలంటీర్లు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణంలో భూమిని కోల్పోయిన వారికి
నష్ట పరిహారం చెల్లించండి

విశాలాంధ్ర - పెళ్లకూరు: మండలంలోని నెలబల్లి గ్రామం సర్వే నంబర్ 497లో అక్కగారి పేట దళితులకు 71లో భూమి కోల్పోయిన వారికి నష్టపరిహారం చెల్లించాలని "రెండు సంవత్సారాలుగా అధికారుల చుట్టూ తిరిగిన" 7 మంది దళితు లకు నష్టపరిహారం ఇవ్వలేదని.ఈ విస్యంగా "11-08-2023 వ తేదీన,నాయుడు పేట పూతలపట్టు 71లో అక్కాగారి పేట దళితులు రోడ్డు పనులను అడ్డుకొని",భూమీ పరిహారం ఇవ్వాలని రోడ్డులో నిరసన చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో దళిత గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి వై.నందయ్య,భూ భాధ్యతలు యన్.సురేష్ బాబు, ఇ.ఉదయ్ కుమార్, టి.వెంకటేశ్వర్లు, ఇ.బాబు, ఇ.సులోచనమ్మ, ఇ.రాగమ్మ, బి.జగ్గయ్య, ఇ.సుందరయ్య తరి తరులు పాల్గొన్నారు.ఈ విషయమై తాసిల్దారును రామయ్య వివరణ కోరగా అక్క గారి పేట రైతుల నష్టపరిహార విషయమై జాయింట్ కలెక్టర్ గారికి నివేదిక పంపామని, పై విషయం పరిశీలించి న్యాయం చేస్తామని తెలియజేశారు.

జలకళ పథకాన్ని అమలు చేయాలి
వ్యవసాయ సలహా సంఘం చైర్మన్ శ్యాంప్రసాద్‌రెడ్డి

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు మండలంలో జలకల పథకాన్ని అమలు చేయాలని స్థానిక వ్యవ సాయ సలహా సంఘం చైర్మన్ శ్యాంప్రసాద్ రెడ్డి అది కారులను కోరారు.శుక్రవారం వ్యవసాయ కార్యాల యంలో వ్యవసాయ శాఖ ఏడి సుబ్రహ్మణ్యం పర్యవే క్షణలో వ్యవసాయ సలహా సంఘం సమావేశం జరిగింది.ఈ సందర్భంగా వ్యవసాయ సలహా సంఘం చైర్మన్ శ్యాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ జలకళ పథకం కోసం పలు రైతులు దరఖాస్తు చేసుకున్నట్లు గుర్తు చేశారు.అయితే రెండేళ్లు దాటిన ఇంతవరకు మండలంలో జలకల పథకం అమలు కాలేదు అన్నారు.దీనిపై అధికా రులు దృష్టి సారించి జలకల పథకాన్ని వీలైనంత త్వరగా ప్రారంభించాలని ఆయన కోరారు. రైతులకు ప్రభుత్వం అందిస్తున్న అవి వివిధ పథకాలను సక్రమంగా అందించాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతి మండలంలోనూ వ్యవసాయ సలహా సంఘాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అయితే కొన్ని అనుబంధ శాఖల అధికారులు సలహా సంఘం సమావే శానికి హాజరు కాకపోవడంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుపోవాలని ఆయన వ్యవసాయ అధికారులను కోరారు.వ్యవసాయ శాఖ ఏడి సుబ్రమణ్యం మాట్లాడుతూ ప్రతి రైతు భరోసా కేంద్ర పరిధిలో రైతుల కోసం కేటాయిస్తున్న ఎరువు లను వారికి విక్రయించి టార్గెట్ను పూర్తి చేయాల్సిన బాధ్యత సచివాలయ వ్యవసాయ అసిస్టెంట్లపై ఉంద న్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏవో మురళి,రెవిన్యూ ఏఎస్ఓ రాఘవరెడ్డి, హార్టికల్చర్ అధికారిని రాధారాణి,సచివాలయ వ్యవసాయ అసిస్టెంట్లు మదన్మోహన్,స్వర్ణ, రుద్రయ్య ,వెటర్నరీ అసిస్టెంట్ కుసుమ పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్ల పరిశీలనలో నలుగురు ఓకే
ఒక నామినేషన్ తిరస్కరణ



విశాలాంధ్ర- సత్యవేడు:సత్యవేడు మండ లంలో పలు పంచాయతీలలో వార్డు సభ్యుల ఉపఎన్నికలకు సంబంధించి నామినేషన్ల పరిశీలన శుక్రవారం జరిగింది.మండల పరి షత్ కార్యాలయంలో ఎన్నికల అధికారి మణ బాబు ఆధ్వర్యంలో పంచాయతీ సెక్రెటరీ రమణమూర్తి, ప్రకాష్ బృందం నామినేషన్లను పరిశీలించారు.ఇందులో భాగంగానే మండలంలోని ఇరుగుళం పంచాయతీ రెండవ వార్డుకు(జనరల్ కేటగిరికి) వైయస్ఆర్‌పీ మద్దతుదారురాలు అభ్యర్థిగా బి.వసంత, దాసుకుప్పం పంచా యతీలో మూడవ వార్డు(ఎస్టి మహిళ క్యాటగిరి) టిడిపి మద్దతుదారురాలు అభ్యర్థిగా రవణ మ్మ, కృష్ణవేణి తదితరులు దాఖలు చేసిన నామినేషన్ పత్రాలను సవ్యంగా ఉన్నట్టు ఎన్నికల అధికారి ప్రకటించారు.మల్లవారిపాలెం తూర్పు పంచాయతీలో ఆరవ వార్డుకు (ఎస్సీ జనరల్) వైఎస్ఆ ర్సిపికి చెందిన వెట్టిగిరిజదాఖలుచేసిన నామినేషన్ను ఆమోదిం చగా,మరో అభ్యర్థి ఎం శేఖర్ దాఖ లు చేసిన నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారి మణిబాబు తిరస్కరించారు .నామినే షన్ను పూర్తి స్థాయిలో పూరించకపోవడం, సరైన ధ్రువీకరణ పత్రాలు సమర్పించకపోవడంతో అభ్యర్థి శేఖర్ నామినేషన్ను తోసిపుచ్చారు.నామినేషన్ల పరిశీలన ప్రక్రియలో అభ్యర్థులతో పాటు వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి,సన్యాసయ్య,ఇరుగులు సర్పంచ్ శేఖర్, టిడిపి మండల అధ్య క్షులు ప్రవీణ్ కుమార్ రెడ్డి,మాజీ జిల్లా పరిషత్తు ఉపాధ్యక్షుడు సుందర్ రామిరెడ్డి పాల్గొన్నారు.

ఉద్యోగాల భర్తీలో అన్యాయం చేశారు
ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్, గిరిజన సంఘాల ఆధ్వర్యంలో ధర్నా



విశాలాంధ్ర - తిరుపతి: సంస్కృతిక జాతీయ విశ్వవిద్యాలయ తిరుపతి నందు ఈరోజు ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ మరియు గిరిజన సంఘాల ఆధ్వర్యంలో విసి కార్యాలయం ఎదుట ధర్నానిర్వ హించడం జరిగింది. స్థానిక జాతీయ సాంస్క్రిట్‌లో ఒక బీసీ మహిళకు రావాల్సిన ఉద్యోగాల భర్తీ విషయంలో అన్యాయం చేసినటువంటి విసి కృష్ణమూర్తి రిజిస్టర్ చల్లా వెంకటేష్ రిటైర్డ్ ఆర్మీ ఇద్దరు కలిసి కారుణ్య నియమకాల్లో ఒక బీసీ మహిళకు రావలసిన ఉద్యోగాలు ఇతర కులాలకు ఇవ్వడం జరిగిందని దానికి నిరసనగా బాధ్యతలు పార్టీ మరియు గిరిజన సంఘం నాయకులు, బీసీ సంఘం నాయకులు కలిసి వైస్ ఛాన్సర్ చాంబర్ ఎదుట ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్ర మంలో టిఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షుడు మాట్లాడుతూ కే . అక్కులప్ప నాయక్ మాట్లాడుతూ గతంలో కూడా ఇదే యూనివర్సిటీ నందు ఎస్టి ఎస్సీ బీసీ రోస్టర్లు పాటించకుండా నాన్ టీచింగ్ టీచింగ్ పోస్ట్ చేయడం జరిగింది. అక్కడ ఉన్నటువంటి యూనివర్సిటీ అధికారులు పాటించకుండా తమ బంధువులకి తమకు అనుకూలంగా ఉన్నవారికి పోస్టులు భర్తీ చేయడం జరిగినది గతంలో కూడా గిరిజనులకు చాలా అన్యాయం చేసినటువంటి సాంస్కృతి జాతీయ విద్యాపీఠంలో అన్న గారిన వర్గానికి జాతీయ విశ్వవిద్యాలయం నందు ఉద్యోగం చేసే అర్హత లేదని నాయకులు మాట్లాడడం జరిగింది. ఈ విషయాన్ని యూనివర్సిటీ సి మాట్లాడుతూ గతంలో ఎస్టీ ఎస్సీబీసీలకు అన్యాయం జరగడం వాస్తవమని మేము రూల్ ప్రకారం భర్తీ చేయాలనుకున్నాం కానీ కొన్ని అనిర్వకారణాల ఆమెకు రావాల్సింది పోస్ట్ ని ఓసి క్యాటగిరి ఇవ్వడం జరిగిందని వివరణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘ నాయకులు పాల్గొన్నారు.